మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



# జీరో బిల్లులు వచ్చేశాయ్..

- అమలుల్లోకి గృహజ్యోతి పథకం
- 200యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కింద బిల్లులు
- మీటర్‌కు రేషన్ కార్డు లింక్ చేసిన బిల్ రీడర్లు
- నాగర్‌కర్నూల్ జిల్లాలో జీరో బిల్లులు అందజేసిన విద్యుత్ శాఖ
- హర్షం వ్యక్తం చేస్తున్న వినియోగదారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 7, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు అడుగులు వేస్తున్నది. ఇందులో భాగంగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, కుటుంబానికి రాజీవ్ భీమా పథకం ప్రారంభించగా గృహజ్యోతి పథకం కింద 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమల్లోకి వచ్చింది. ఇందులో భాగంగా బిల్ మీటర్ రీడర్లు మీటర్ నెంబర్‌కు రేషన్ కార్డును అనుసంధానం చేయగా అధికారులు జీరో బిల్లులు మంజూరు చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో గురువారం నుంచి జీరో బిల్లులు మంజూరు చేయడంతో వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే గృహజ్యోతి పథకం నిరంతర ప్రక్రియ అని, ప్రతి ఒక్కరూ బిల్ రీడర్లకు తెల్లరేషన్‌కార్డు, ఆధార్ కార్డు జత చేసి ఇవ్వాలని అధికారులు సూచిస్తున్నారు. అన్ని జిల్లాలో అన్ని గ్రామాలకు జీరో బిల్లులు మంజూరు చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఎన్నికల కోడ్ కారణంగా కాస్త ఆలస్యం అయిందని, ప్రతి ఒక్కరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



నాగర్‌కర్నూల్ లో అందజేసిన జీరో బిల్లు

రేషన్ కార్డు లింక్ తప్పనిసరి..

- ఉచిత విద్యుత్ పథకానికి తెల్లరేషన్ కార్డు తప్పనిసరి
- 200యూనిట్ల పథకం అమలు కావలంటే లబ్ధిదారులు తమ ఇంటి విద్యుత్ మీటరుకు రేషన్ కార్డు అనుసంధానం చేయించాలి. ఈమేరకు ఇప్పటికే బిల్ రీడర్లు మీటర్లకు రేషన్ కార్డును అనుసంధానం చేస్తున్నారు. - బిల్ రీడర్లు ఇంటికి వచ్చినప్పుడు తమ రేషన్ కార్డును చూయించి మీటరుకు లింగ్ చేయించాలి.
- ఒక ఇంటికి ఒకే మీటరుకు రేషన్ కార్డును లింక్ చేస్తారు. ఒకే ఇంట్లో ఒకరిపైనే రెండు మీటర్లు ఉన్నా ఒక్క మీటరుకే అనుసంధానం చేస్తారు. కమర్షియల్ మీటర్ ఉంటే పథకం వర్తించదు. ఒకటి డొమెస్టిక్, కమర్షియల్ రెండు ఉంటే డొమెస్టిక్ మీటరు రీడింగ్ 200యూనిట్ల లోపు ఉంటే పథకం వర్తిస్తుంది.
- అద్దెకున్న వారికి సైతం పథకం వర్తిసుంది.
- ఒక వేళ మీటరు రీడర్లు వచ్చినప్పుడు సమయానికి ఇంట్లో లేకుంటే తర్వాత అయినా లబ్ధిదారులు కరెంట్ బిల్, మీటరు నెంబర్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు తీసుకొని ఏఈ కార్యాలయానికి వెళ్తే అక్కడ అనుసంధానం చేస్తారు.
- పథకం అమలుకు ఎలాంటి నిబంధన లేదు. ఇది నిరంతర ప్రక్రియ.

## తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు..

**ఆత్మకూర్ జూన్ 7 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన ఐదు సంవత్సరాల బాలుడు వసంత కుమార్ను ఆత్మకూరు పోలీసులు తక్షణమే స్పందించి సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకొని తల్లిదండ్రులకు అప్పచెప్పారు. పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన వసంత కుమార్ పిల్లలతో ఆడు కుంటూ పట్టణంలోని ఇతర కాలనీలకు వెళ్లిపోవడంతో కొంత మంది యువకులు బాలుని ఆత్మకూరు పోలీసులకు అందజేశారు. వెంటనే ఆత్మకూరు ఎస్సై నరేందర్ సోషల్ మీడియా ద్వారా పట్టణ ప్రజలకు సమాచారం అందించడంతో బీసీ కాలనీకి చెందిన తల్లి మమత ఆత్మకూరు పోలీస్ స్టేషన్కు చేరుకోని తన కుమారుడిని తీసుకువెళ్లారు పోలీసులు తక్షణమే స్పందించి తప్పిపోయిన బాలుడిని తల్లి దండ్రుల చెంతకు చేర్చడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



తప్పిపోయిన బాలుని చేరదీసుకున్న తల్లి మమత

# గ్రూప్1 పరీక్ష..
# పక్కాగా నిర్వహించాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ ఆదేశం
- అభ్యర్థులకు షూస్, సాక్స్‌లు ధరించరాదు..
- పరీక్ష నిర్వహణపై సమీక్ష
- అభ్యర్థులకు సూచనలు

### జారీ చేసిన యంత్రాంగం



మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 7 ప్రభాతవార్త:** గ్రూప్ 1 పరీక్ష పక్కాగా నిర్వహించాలని, నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిపార్టుమెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లకు, రూట్ ఆఫీసర్లకు గ్రూప్1 పరీక్ష నిర్వహణపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిజిపిఎస్‌సి ద్వారా ఈనెల 9వ తేదీన నిర్వహించబడుతున్న గ్రూప్ 1 పరీక్ష ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, పరీక్ష వ్రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో ఫర్నీచర్, త్రాగునీరు సౌకర్యం, లైట్‌లు, ఫ్యాన్‌లు, వర్కింగ్ కండిషన్‌లో ఉన్నాయా పరిశీలిచాలని అన్ని వసతులు ఉండాలని ఆదేశించారు. డిపార్టుమెంట్ ఆఫీసర్లు కేంద్రాలలో సీటింగ్ అరేంజ్‌మెంట్, వసతులు పరిశీలించాలని, ఆడ, మగ అభ్యర్థులకు విడివిడిగా తనిఖీ ఏర్పాట్లు చేయాలని, ఇతరులను అనుమతించవద్దని, ఫ్లయింగ్ స్క్వాడ్స్ పరీక్ష కేంద్రాలను పరిశీలించాలని, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు అభ్యర్థుల ఐడి కార్డులతో హాల్ టికెట్లను పరిశీలించాలని, పరీక్ష కేంద్రాలలో ఎవరికీ మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని,ఒక చీఫ్ సూపరింటెండెంట్‌కు మాత్రము ఎమర్జెన్సీ కోసం అనుమతి ఉందని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద వైద్యారోగ్య శాఖ మెడికల్ టీమ్‌ను ఫస్ట్ ఎయిడ్ మందులతో, ఓఆర్ఎస్ ప్యాకెట్‌లతో సిద్ధంగా ఉండాలని అన్నారు. ఆర్టీసి విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరే విధంగా తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో మున్సిపల్ అధికారులు శానిటేషన్ నిర్వహించాలని ఆదేశించారు.

**ఇవీ అభ్యర్థులకు సూచనలు..**

- ఈనెల 9వ తేదీన జరిగే గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు 36 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందది. ఉదయ 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు పరీక్ష జరుగుతుంది.
- 15,199 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. హాల్ టికెట్‌ను హెచ్‌టిటిపి://డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టిఎస్‌పిఎస్‌సి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- హాల్ టికెట్‌ను ఎ4 పేపర్‌లో ప్రింట్ తీసుకోవాలి
- హాల్ టికెట్‌లోని నిర్దేశిత స్థలంలో అభ్యర్థి లేటెస్ట్ ఒరిజినల్ పాస్‌పోర్టు సైజ్ ఫొటోను గమ్‌తో అతికించాలి.
- అభ్యర్థులు పరీక్ష హాలుకు హాల్ టికెట్‌తో పాటుగా ఆధార్ కార్డు, పాస్‌పోర్టు, పాన్‌కార్డు, ఓటరు ఐడి కార్డు, ఇతర ప్రభుత్వ ఫొటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి, బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌ను తప్పనిసరిగా తీసుకెళ్లాలి.
- ఒకవేళ హాల్ టికెట్‌లో ఫొటో సరిగా ముద్రణ కాకపోయినా, లేదా కనిపించనట్లయితే అభ్యర్థి గెజిటెడ్ అధికారి/ అభ్యర్థి చివరగా చదివిన సంస్థ ప్రిన్సిపాల్ చేత ధృవీకరించబడిన మూడు (3) పాస్‌పోర్టు సైజ్ ఫొటోలను, అండర్ టేకింగ్ ఫామ్ (టిజి పీఎస్‌ఎసీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌తో) పాటుగా తీసుకురావాలి.
- అట్టి ఫొటోలు, అండర్ టేకింగ్ ఫామ్‌ను పరీక్ష హాల్‌లోని ఇన్విజిలేటర్‌కు సమర్పించినట్లయితే అభ్యర్థి పరీక్షకు అనుమతించబడతారు. లేనట్లయితే అభ్యర్థిని పరీక్ష హాల్‌లోకి అనుమతించబడరని తెలిపారు. - అభ్యర్థులు పరీక్ష సమయం పూర్తయ్యే వరకు పరీక్ష హాలు నుండి బయటకు వెళ్లేందుకు అనుమతించబడరని, పరీక్ష హాలును వదలి వెళ్లేముందు అభ్యర్థి ఓఎంఆర్ ఆన్సర్ షీట్‌ను ఇన్విజిలేటర్‌కు అందజేయాలి.
- బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా అభ్యర్థి తన బయోమెట్రిక్‌ను క్యాప్చర్ చేసే వరకు పరీక్ష హాలు నుంచి బయటకు అనుమతించబడరు.
- అభ్యర్థి ఎవరైనా తన బయోమెట్రిక్‌ను ఇవ్వకపోతే వారి ఓఎంఆర్ ఆన్సర్‌షీట్ మూల్యాంకనం చేయబడదు.
- చేతులకు మెహందీ, టాటూలతో పరీక్షకు వెళ్లకూడదని, ఒకవేళ ఉంటే బయోమెట్రిక్ చేయుటకు తంబ్ ఇంప్రెషన్ పడకపోవచ్చు.
- పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు షూస్, సాక్స్ ధరించరాదు. కేవలం చెప్పులు మాత్రమే ధరించాలి.
- పరీక్ష కేంద్రంలోనికి ప్రవేశించడానికి ఉదయం 9 గం.ల నుండి 10 గం.ల వరకు అనుమతి ఉంటుంది.
- ఉదయం 10 గం.ల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాలులోనికి అనుమతించబడరు.
- పరీక్ష కేంద్రం మెయిన్ గేట్ ఉదయం 10. గం.లకు మూసివేస్తారు.
- అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒకరోజు ముందుగా తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా కేంద్రంలో ఖచ్చితమైన ప్రదేశాన్ని తెలుసుకోవాలి
- పరీక్ష కేంద్రంలోకి వాటర్ బాటిల్ అనుమతించరని, పరీక్ష కేంద్రం వారే తాగునీటి సౌకర్యం కల్పిస్తారు.
- పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్‌ఫోన్‌లు, కాలిక్యులేటర్లు, చేతి గడియారాలు, హ్యాండ్‌బ్యాగులు, బ్లూటూత్ డివైస్‌లు, పెన్‌డ్రైవ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు,తెల్ల కాగితాలు అనుమతింబడవు.
- పరీక్ష కేంద్రం వద్ద వస్తువులు భద్రపరచడానికి కమిషన్ ఎలాంటి క్లోక్‌రూమ్/ స్టోరేజీ సౌకర్యం కల్పించలేదు. కాబట్టి అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.
- పరీక్ష వ్రాసే అభ్యర్థుల సౌలభ్య కోసం సమయాన్ని అంచనా వేయడానికి ప్రతి అరగంట పూర్తయిన తర్వాత హెచ్చరిక బెల్ మోగించబడుతుంది.
- పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఈ సూచనలు పాటించాలని కోరారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్‌లు పరీక్షా కేంద్రాలు తనిఖీ నిర్వహించాలని అన్నారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్‌లు సంఘటనలు జరిగినా జిల్లా కలెక్టర్, టిజిపిఎస్‌సికి సమాచారం అందించాలని అన్నారు. రూట్ అధికారులు ఉదయం 5 గం.లకు హాజరు కావాలని తెలిపారు. అదనపు ఎస్పీ రాములు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్‌శాఖ ద్వారా ప్రశాంతంగా పరీక్ష నిర్వహణకు భద్రత, ట్రాఫిక్, క్యూలైన్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి రూట్‌కు ఒక సర్కిల్ ఇన్స్‌పెక్టర్, ఇద్దరు ఆర్మ్డ్ గార్డ్‌లు ఉంటారని, స్ట్రాంగ్ రూం నుండి పరీక్ష కేంద్రాలకు కాన్ఫిడెన్షియల్ మెటీరియల్‌ను రవాణా చేసేందుకు ఎస్కార్ట్‌గా ఉంటారని అన్నారు. ఉదయం 5 గం.లకు స్ట్రాంగ్ రూం వద్ద రిపోర్టు చేస్తారని తెలిపారు. ప్రతి సెంటర్ వద్ద ఎస్సై, నలుగురు కానిస్టేబుల్‌లు విధులు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో టిజిపిఎస్‌సి రీజనల్ కో ఆర్డినేటర్‌లు నాగరాజు, అధికా సుజీవన్ పాల్గొన్నారు.



హాజరైన అధికారులు

## గ్రూప్ 1 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు..

### జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల ప్రతినిధి జూన్ 7 ప్రభాతవార్త:** టీజీపీఎస్సీ ద్వారా ఈ నెల 9వ తేదిన నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్ష ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, పరీక్ష వ్రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్ష వ్రాసే అభ్యర్థుల కోసం కొన్ని సూచనలు జారీ చేశారు. ఈ నెల 9వ తేదిన జరిగే గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు 14 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల నుండి పరీక్ష జరుగుతుందని, సుమారు 5233 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్ష రాసి అభ్యర్థులు పరీక్ష హాలుకు హాల్ టికెట్‌తో పాటుగా ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు, పాన్‌కార్డు, ఓటరు ఐడి కార్డు, ఇతర ప్రభుత్వ పోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి మరియూ బ్లూ బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌ను తప్పనిసరిగా తీసుకెళ్లాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో ఎవ్వరికి కూడా మొబైల్ ఫోన్లు అనుమతించబడదని, చీఫ్ సూపరింటెండెంట్లకు మాత్రమే అత్యవసర సేవలకు అనుమతించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు పరీక్ష సమయం పూర్తయ్యే వరకు పరీక్ష హాలు నుండి బయటకు వేళ్లేందుకు అనుమతించబడదని, పరీక్ష హాలును వదలి వెళ్లే ముందు, అభ్యర్థి ఓయంఆర్ అన్సర్ షీట్‌ను ఇన్విజిలెటర్‌కు అందజేయాలని, బయోమెట్రిక్ ఇన్విజిలెటర్ ద్వారా అభ్యర్థి తన బయోమెట్రిక్ ను క్యాప్చర్ చేసే వరకు పరీక్ష హాలు నుండి బయటకు అనుమతించబడదని, అభ్యర్థి ఎవరైనా తన బయోమెట్రిక్ ను ఇవ్వకపోతే వారి ఓయంఆర్ అన్సర్ షీట్ మూల్యంకనం చేయబడదని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి ప్రవేశించడానికి ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు అనుమతి ఉంటుందని, ఉదయం 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైననూ పరీక్ష హాలులోనికి అనుమతించబడరని, పరీక్ష కేంద్రం మెయిన్ గేట్ ఉదయం 10 గంటలకు మూసి వేయబడుతుందని తెలిపారు. గడియారాలు, బంగారు అభరణాలు, హాండ్ బ్యాగ్‌లు, బ్లూటూత్ అనుమతించబడవని, ప్యాడ్‌లు, పెన్ డ్రైవ్‌లు, తెల్ల కాగితాలు అనుమతించబడవని తెలిపారు. పరీక్ష వ్రాసే అభ్యర్థుల సౌలభ్యం కోసం, సమయాన్ని అంచనా వేయడానికి ప్రతి అరగంట పూర్తయిన తర్వాత హెచ్చరిక బెల్ మోగించబడుతుందని, పరీక్షకు హజరయ్యే అభ్యర్థులు ఈ సూచనలు తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో కోరారు.



## ఎమ్మెల్యే జోలికోస్తే ఊరుకోం...!

- అవినీతి తిమింగలాల బాగోతంలో
- భరతం పట్టే రోజులు దగ్గరలో ఉన్నాయి...
- మీ నాయకుడు ఒంటెద్దు పోకడ వల్ల పార్టీ మారినాం..!
- మున్సిపాలిటీ ఖజానాను లూటీ చేసిన ఘనత మీదే...!
- మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ తారస్థాయిలో ధ్వజం...!



నంది హిల్స్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్

**వనపర్తి ప్రతినిధి జూన్ 7 ప్రభాతవార్త :** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జోలికి వస్తే నాలుకలు చిరేస్తాం అన్ని ఘాటుగా మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ హెచ్చరించారు పట్టణంలోని నంది హిల్స్ కాంగ్రెస్ పార్టీ కార్యాయలయంలో విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ మాట్లాడుతూ, అవినితి అంత బట్టబయలు చేస్తాం పదవీ పోయి అలా మాట్లాడుతున్నారు. దేశ్ కే నేత అన్న మీ నాయకుడు, 12 నుంచి 14 సీట్లు వస్తాయి అన్నమాట ఏమైంది, రాష్ట్రంలో మొత్తం చూస్తే గుండు సున్నా ఫలితాలు వచ్చాయి. గత ఎలక్షన్ లో 80వేల ఓట్లు పడ్డాయి , ఇప్పుడు ఎందుకు 40 వేల ఓట్లు వచ్చాయి. బిఆర్ఎస్ పార్టీలో లోపకార ఒప్పందంతో ఎనిమిది చోట్ల డిపాజిట్ కోల్పోయారు, ఎక్కడ అవినితీ వెలికి తీస్తాం అని భయపడి ఆగమేఘ్యాలుగా పత్రిక సమావేశం ఏర్పాటు చేస్తున్నారు, ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎక్కడ కూడా చిన్నారెడ్డిని బహిరంగంగా ఆయన పేరు కూడా ఎక్కడ మాట్లాడలేదు, అయినా మీకు ఏం అవసరం ఉంది అని అడుగుతున్నా..

**అవినీతీ తిమింగలను బయటికి తీస్తాం...!**

మీ నాయకుడు పెద్ద తిమింగలం, దానికి తోడుగా చిన్న తిమింగలలు వనపర్తి రాజీవ్చౌక్‌లో డబ్బాలు ఏర్పాటుకు వసూల్లో బేరం చేసింది నువ్వు కాదా, మున్సిపాలిటీ ఉన్న టఫ్ఫెట్ ఫండ్స్ అన్ని చెరువుల మరమ్మతుల పేరుతో 1.80లక్షల ఖజానాలుటి -మిగతా4లో..

## గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష
## పకడ్బందీగా నిర్వహించాలి...

### వనపర్తిజిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి జూన్ 7 ప్రభాతవార్త :** జూన్ 9, ఆదివారం నాడు జరిగే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు హజరయ్యే అభ్యర్థులు ఉదయం 9 గంటల నుండి 10 గంటల లోపు పరిక్షా కేంద్రంలో హాజరు అవ్వాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. గ్రూప్-1 పరీక్షల నిర్వహణ పై శుక్రవారం ఉదయం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌తె కలిసి రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, డిపార్మెంట్ ఆఫీసర్లుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్షల నిర్వహణకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఇచ్చిన నియమ నిబంధనలను తూ.చ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్షా కేంద్రంలో అనుమతి లేదని స్పష్టంగా వివరించారు. ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలో అనుమతించాలని 10 గంటలకు గేట్ లు మూసి వేయాలని అన్నారు. 9:30 నుండి బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని సూచించారు. పరీక్ష అయిపోయే వరకు మెడికల్ ఎమర్జెన్సీ ఉంటే తప్ప మధ్యాహ్నం 1:00 గంటకు ముందు ఏ ఒక్క అభ్యర్థిని పరీక్షా కేంద్రం నుండి బయటకు పంపడానికి వీలు లేదని తెలియజేవారు, బాధ్యతలు అప్పగించిన అధికారులు, సిబ్బంది ఎలాంటి పొరపాట్లు, నిర్లక్ష్యానికి తావు లేకుండా అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, ఒక్క తప్పు జరగడానికి వీలు లేదని హెచ్చారించారు. పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్ తీసుకువెళ్ళడానికి అనుమతి లేదని తెలిపారు. అధికారులు ఒకరోజు ముందుగానే కేటాయించిన పరీక్ష కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లు పరిశిలించుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోని కనిపించే ప్రతి ఒక్కరి అధికారిక గుర్తింపు కార్డులు, హాల్ టికెట్ లు పరిశీలించాలి. పరీక్షల నిర్వహణకు సంబంధం లేని ఏ ఒక్కరూ పరిసరాల్లో కనిపించడానికి వీలు లేదన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతి లేదు. అధికారులు, ఇన్విజిలేటర్లు సైతం ఫోన్ కానీ డిజిటల్ గడియారం కానీ తీసుకువెళ్ళడానికి అనుమతి లేదని తెలిపారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో ఎలాంటి వాహనాలు నిలపడాని వీలు లేదని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే మాత్రం చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చారించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ రూట్ ఆపీసర్లు, డిపార్టెర్మెంట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా అధికారుల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్

### అలంపూర్ అభివృద్ధికి కృషి చేస్తా
## శాంతినగర్‌లో భారీ ర్యాలీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సంపత్

**అలంపూర్ జూన్ 7 ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లురవి సహకారంతో అలంపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ అన్నారు. శుక్రవారం గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ శాంతినగర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో చేపట్టిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ముందుగా అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ ఏర్పాటు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందిన ఎంపీ ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గం నుంచి భారీ -మిగతా4లో..

## ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన చైర్మన్‌లు సరిత,కేశవ్‌లు

### వైద్య సిబ్బంది పని తీరు పట్ల రోగులను అడిగి తెలుసుకున్న జడ్పీ చైర్మన్ సరిత

**గద్వాల ప్రతినిధి జూన్ 7 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జడ్పీ చైర్మన్ సరిత, మున్సిపల్ బీఎస్ కేశవ్ లు ఆకస్మికంగ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్యులు రోగులకు సేవలు ఎలా అందిస్తున్నారు. అని రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల పని వేళలను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల హాజరు పట్టికను పరిశీలించారు. అలాగే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడ వైద్య సిబ్బంది రిజిస్టర్ పట్టికను పరిశీలించి, రోగుల వివరాలను ఆసుపత్రి సుపర్ డెంట్ నవీన్ క్రాంతిని సరిత అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వస్తే డాక్టర్లు, సిబ్బంది పట్టించుకుంటున్నారా అంటూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే రోగులను, గర్భిణి స్త్రీలను జెడ్పీ చైర్ పర్సన్ సరిత అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డ్ లలో అడ్మిటై ఉన్న రోగులకు చికిత్స అందించడంలో వైద్య సిబ్బంది ఎలాస్పందిస్తూన్నారో, సమయానికి వైద్య సేవలు అందిస్తున్నారా, లేదా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటిస్తూ, రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సిబ్బందికి హెచ్చరించారు. అలాగే ఆసుపత్రిలో నిధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సంబంధించిన పూర్తి వివరాలు, సిబ్బందికి సంబంధించిన కాంట్రాక్టు ఏజెన్సీల వివరాలు అందజేయాలని జెడ్పీ చైర్ పర్సన్ సరిత, సూపరిడెంట్ నవీన్ క్రాంతికి తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి సభ్యులు గంజిపేట్ శంకర్, మధుసూదన్ బాబు, కైన్సిలర్ సరహరి గౌడ్, ఎల్లప్ప, మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు,నాగేంద్ర యాదవ్, జమ్మిచేడు సురేష్, కోటేష్, ఆనంద్, కొత్త గణేష్, దినేష, బి.ఆర్ ఇమ్మనేయిల్,సి.వై. అనిల్, కురవ శ్రీనివాసులు, కుమ్మరి నారాయణ, తిమ్మయ్య, జమ్మిచేడు రాము, రవి తదితరులు ఉన్నారు.



గద్వాల ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న జడ్పీ చైర్మన్ సరిత, ఎంపీ కేశవ్‌లు

## పాఠశాల విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**ఉప్పునుంతల, జూన్ 07 ప్రభాతవార్త :** ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఏకరూప దుస్తులను ఆయా పాఠశాల హెచ్ఎంలకు మండల విద్యాశాఖాధికారి రామారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ఆయా పాఠశాలలో ఉన్న



విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించాలనే లక్ష్యంతో పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండలంలో పెద్దాపూర్, మొల్గర, కొత్త రాంనగర్, పిరట్వాన్‌పల్లి, రాయిచేడ్, గట్టుకాడిపల్లి, సూర్యానాయక్ తండా, సీబీ తండా పాఠశాల విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రామారావుతో పాటు డిపిఎం శ్రీనివాసులు, ఐకెపి ఎపిఎం సైదులుతో పాటు ఆయా పాఠశాలల హెచ్ఎంలు కట్ట నరసింహారెడ్డి, పోకల రవిశేఖర్, రామస్వామి, కపిలవాయి విష్ణుమూర్తి, లక్ష్మీనారాయణ, నరసింహారెడ్డి, లక్ష్మయ్య, ఐకెపి సిసి మల్లేష్, మహిళా సంఘం నాయకురాలు సునిత తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన హెడ్‌కానిస్టేబుల్ కుటుంబానికి
## రూ.8 లక్షల చెక్కును అందించిన ఏఓ సతీష్

**గద్వాల ప్రతినిధి జూన్ 7 ప్రభాతవార్త:** మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కును జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేర కు ఏఓ సతీష్ శుక్రవారం అందజేశారు. ఇటిక్యాల పోలీసు స్టేషన్‌లో పనిచేస్తూ ఈ సంవత్సరం జనవరి నెలలో అనారోగ్యం చేత మరణించినా హెడ్‌కానిస్టేబుల్ ఎం.ప్రసాద్ కుటుంబ సభ్యులకు శుక్రవారం జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరక ఏవో సతీష్



ఎనిమిది లక్షల రూపాయల భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కును అందించారు. పెన్షన్, ఇతర ప్రయోజనాలను త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ నాగేంద్ర, సీనియర్ అసిస్టెంట్ వినోద్, ఎం.ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇళ్ల మధ్యలో మురుగును తొలగించండి..

**ఆత్మకూర్ జూన్ 7 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని నేతాజీ నగర్‌లో గల ఉర్దూ మీడియం పాఠశాల ఆవరణలో గత కొన్ని రోజులుగా పేరుకుపోయినటువంటి మురుగును తొలగించి పరిశుభ్రతను అందించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. పాఠశాల ఆవరణలోని ఖాళీ ప్రదేశంలో వర్షపు నీరు చేరి మురుగు పేరుకుపోవడంతో



దుర్గంధవాసన నెలకొన్న నేపథ్యంలో కాలనీవాసులు మురుగును భరించలేక తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ కు మురుగును తొలగించాలంటూ గడచిన వారం రోజులుగా విజ్ఞప్తి చేస్తున్నప్పటికి చర్యలు చేపట్టకపోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా మున్సిపల్ ఛైర్మన్ మురుగును తొలగించి కాలనీవాసులకు దుర్గంధ భరితమైన వాసననుండి అంటువ్యాధులు సోకకుండా చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే
## కఠిన చర్యలు తీసుకుంటాం ఏఓ

**ఖిల్లా ఘనపురం జూన్ 7 ప్రభాతవార్త :** విత్తనాలు ఎరువులు అమ్మే దుకాణాదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల కేంద్రంతో పాటు సోలీపూర్ గ్రామంలో విత్తనాలు ఎరువులు అమ్మకందారుల షాపులను మండల డిప్యూటీ తాసిల్దార్ పరమేష్ తో కలిసి తనిఖీ చేశారు మండలంలో వ్యవసాయ అధికారులతో పాటు రెవెన్యూ



పోలీసు అధికారులతో కలిపి మండల టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశామని ఈ నెల ఒకటి నుండి పదవ తారీకు వరకు అన్ని షాపులను తనిఖీలు నిర్వహిస్తామన్నారు విత్తనాలు అమ్మి ఫర్టిలైజర్ షాప్ లో యజమానులు రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు అమ్మకంతో పాటు కొనుగోలు చేసిన వాటికి రసీదులు రైతులకు అందజేయాలన్నారు షాపులో యజమానులు ఎలాంటి అవకతవకలకు పాల్పడిన డీలర్షిప్ లైసెన్స్ రద్దుతో పాటు వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు వీరితో హెడ్ కానిస్టేబుల్ మునుస్వామి తదితరులు ఉన్నారు.

## చెరువు మరమ్మతులు చేయండి

**మక్తల్ టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి**

**మక్తల్, జూన్ 07 ప్రభాతవార్త :** మక్తల్ పెద్దచెరువు తూములు పూర్తిగా శిథిలావస్థకు చేరాయని వీటిని వెంటనే మరమ్మతులు చేసి పున: ప్రారంభించాలని, టిడిపి మక్తల్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి కోరారు. ఆయన మక్తల్ చెరువును సందర్శించి తూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వర్షాకాలం ప్రారంభమవుతున్న చెరువు మరమ్మతులు పూర్తి కాలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి చెరువు కింద ఆయకట్టు రైతులు పూర్తిగా నష్టపోకుండా కాపాడాలని కోరారు.

## జలగరి వెంకట్రాములు మూడో వర్ధంతి
## సందర్భంగా గద్వాల జిల్లా ఆసుపత్రిలో అన్నదానం

**గద్వాల ప్రతినిధి జూన్ 7 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో శుక్రవారం అన్నదానం చేయడం జరిగింది. శ్రీకళ్యాణ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం ట్రస్ట్ ద్వారా శుక్రవారం విశ్వహిందూ పరిషత్ కార్యకర్త జలగరి వెంకటరాములు కుటుంబ సభ్యులు ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఐజ మండలంలో ధర్మిక కార్యక్రమాల కోసం విశ్వహిందూ పరిషత్



ద్వారా ఎన్నో కార్యక్రమాలు వారు నిర్వహించడం జరిగింది. ఈ ప్రాంతంలో వెంకటరాములు రామ జన్మభూమి ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేయడం జరిగింది. శుక్రవారం వైద్యం అనేది చాలా ఖర్చుకో కూడుకున్నాది. వైద్య సహాయం కోసం వచ్చిన వాళ్లకు అన్నాదానం పెట్టడం భగవంతునికి సేవ చేయడం లాంటిదే, దాతల సహాయితో ప్రతిరోజు ఈ అన్నదాన కార్యక్రమం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్రీయ స్వయంసేవ సంఘ జిల్లా సంఘచాలక్ గోపాల రావు ఎక్సోట్ నిర్వహిస్తున్నటువంటి శ్రీ కళ్యాణ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం కమిటీ టెస్ట్ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జలగరి అశోక్, జలగరి హరి ప్రసాద్, ట్రస్ట్ నిర్వాహకులు శ్రీకాంత్, న్యాయవాది కే చంద్ర మోహన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బడి,ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి:జిల్లా కలెక్టర్






అధికారుల సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల ప్రతనిధి జూన్ 7 ప్రభాతవార్త :** బడిఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలనే సంకల్పంతో ఈనెల 6నుండి 19వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని అధికారులు అందరు నిబద్ధతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లుతో కలిసి సంబ.3.ంధిత శాఖాధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో చదువు మధ్యలో మానేసిన విద్యార్థులు తిరిగి పాఠశాలల్లో చదువుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పత్తి పొలాల్లో పనిచేసేందుకు ఆగష్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఎక్కువ మంది డ్రాప్ అవుట్స్ అవుతుండడంతో చదువులో వెనకబడుతున్నారన్నారు. బాల కార్మికులు కూడా ఎంత మంది ఉన్నారు. ఎక్కడెక్కడ పని చేస్తున్నారో సంబంధిత అధికారులు వివరాలు సమర్పించాలని ఆదేశించారు. బడి మానేసిన పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేందుకు ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల నుంచి ఒకటవ తరగతిలో, ప్రాథమిక పాఠశాలల నుంచి ఆరో తరగతిలో, ఎంత మంది విద్యార్థులు చేరుతున్నారో పక్కా వివరాలు ఎప్పటికప్పుడు సేకరించి పంపాలని ఆదేశించారు. ఏ ఒక్క విద్యార్థి బడి బయట ఉండకుండా పాఠశాలల్లో చదువుకునేలా మండల స్థాయిలో, గ్రామ స్థాయిలోనూ సంబంధిత అధికారులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించుకుని ఆ వివరాలు ఎప్పటికప్పుడు పంపించాలన్నారు. పాఠశాలల్లో గతంలో ఎంత మంది పిల్లలు ఉండేవారు ఈ విద్యా సంవత్సరం ఎవరెవరు రావడంలేదనే వివరాలు ఉపాధ్యాయులు, సంబంధిత ప్రధానోపాధ్యాయులకే ఎక్కువగా తెలుస్తుందని వారి సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. సీఆర్పీలు ఇప్పటికే ఇంటింటికి తిరిగి బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లో చదువుకునేలా అవగాహన కల్పిస్తుండడంతో వారు వంద శాతం మెరుగైన పనితీరు కనబరిచేలా విద్యాశాఖ అధికారులు తరచూ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కస్తూర్బా పాఠశాలల్లో సీటు లభించని అమ్మాయిలకు ఆయా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే విధంగా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పిల్లలు బడి మధ్యలో మానేయడానికి తల్లిదండ్రులు చెబుతున్న కారణాలు, ఏర్పడుతున్న ఇబ్బందులు ఏమిటో తెలుసుకొని వాటిని పరిష్కరించాలని చెప్పారు. అదేవిధంగా పదవ తరగతి పూర్తి అయిన విద్యార్థులు ఇంటర్, పాలిటెక్నిక్, పై చదువులు చదువుకొనుటకు అవగాహన కల్పించాలన్నారు. పిల్లలను బడికి పంపకుండా పనిలో పెట్టుకుంటే చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకుంటామో తెలియజేసే అంశాలతో కరపత్రాలు ముద్రించి పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫలితంగా జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించే అవకాశం ఉందన్నారు. ఈనెల 12న పాఠశాలలు ప్రారంభమయ్యే రోజు నుంచే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య, నోటు పుస్తకాలను అందించేలా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు తెలియజేశారు. గత విద్యా సంవత్సరం మెరుగైన స్థానాన్ని సాధించేందుకు ఇప్పటి నుంచే ఆయా పాఠవాలలకు జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి పర్యవేక్షణ చేయనున్నట్లు చెప్పారు. బడిబాట సందర్భంగా నిర్వహించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరి తోడ్పాటుతో మన జిల్లా అక్షరాస్యతలో ముందుండేటా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం మండలాల వారీగా విద్యార్థుల వివరాలు, బడిబయటి విద్యార్థుల సంఖ్య, బడిబాట విజయవంతానికి చేసిన ప్రణాళికలు వివరాలు సంబంధించిన మండల విద్యాధికారులు, ఎంపీడీఓలు, పుర కమిషనర్లను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఆర్డిఓ రామచందర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఇందిర, ఇతర జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, ఎంఈఓ లు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# టెండర్ పూర్తయిన ప్రారంభం కాని రోడ్డు పనులు..

**వర్షాకాలపు ప్రారంభ దశలో పడిన వర్షాలకు అధ్వానంగా మారిన పంచాయతీరాజ్ రోడ్లు**



అధ్వానంగా మారిన మామిళ్లపల్లి రామగిరి మార్గం



చిత్తడి వానలకు గోతులుగా ఏర్పడిన మర్రిపల్లి, లక్ష్మాపూర్ రోడ్డు

**ఉప్పునుంతల, జూన్ 07 ప్రభాతవార్త :** వర్షాకాలం ప్రారంభమై రెండు, మూడు రోజులు కాకముందే చెదురు ముదురు వర్షాలు మండలంలో పడుతుండడంతో రైతులలో ఆనందాలు వెల్లివిరుస్తున్న గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పంచాయతీరాజ్ రోడ్ల దుస్థితి అధ్వానంగా ఉంది. కొన్ని రోడ్లకు నిధులు మంజూరై నెలలు గడుస్తున్న ప్రారంభం కాకపోవడం, మరికొన్ని రోడ్లకు నిధులు కేటాయించక పాదచారులు నడవలేని పరిస్థితి నెలకొంది. మండలంలో ఇటీవల కురిసిన మోస్తరు వర్షాలకు మండల కేంద్రమైన ఉప్పునుంత నుంచి కొత్త రాంనగర్‌కు వెళ్లే రోడ్డు గోతులు ఏర్పడి మురుగునీరు నిండి నడవడానికి వీలు లేకుండా పోయింది. అదేవిధంగా మర్రిపల్లి నుంచి లక్ష్మాపూర్ గ్రామానికి వెళ్లడానికి అదే పరిస్థితి. ఉప్పునుంతల నుంచి తాడూరుకు వెళ్లే మార్గంలో కంకర రాళ్లు తేలి కుప్పలుగా మారిపోతున్నాయి. వెల్టూరు దొంక రోడ్డు గోతులు ఏర్పడి నడవలేని పరిస్థితి ఏర్పడింది. సాధారణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఉప్పరిపల్లి నుంచి మమిళ్లపల్లి వరకు బిటి రోడ్డు శంకుస్థాపన చేయడంతో సదరు కాంట్రాక్టర్ వేగవంతంగా రోడ్డు పనులు పూర్తి చేశారు. కంసాన్‌పల్లి సాండ్ క్వారీ రోడ్డు నుంచి కొరటికల్ వరకు 2.75 బిటి రోడ్డుకు నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారు. రోడ్డు పనులు చేసేందుకు కాంట్రాక్టు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ పూర్తి నిర్లక్ష్య వైఖరితో పనులు చేపట్టడం పైగా నాణ్యత చేయకపోవడంతో కొరటికల్ గ్రామ ప్రాంత వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పని దక్షిణ సదరు కాంట్రాక్టర్ మండలంలో ఎక్కడ చేసినా నాణ్యత లేకుండా చేస్తాడని ఎంతమంది ఏకరువు పెట్టుకున్న సంబంధిత అధికారులు సదరు కాంట్రాక్టర్‌కు ఎందుకు కొమ్ము కాస్తున్నారుని అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకుని ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో చర్చించి కంసానిపల్లి శాండ్ క్వారీ రోడ్డు నుంచి కొరటికల్ వరకు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్‌ను ఉప్పునుంతల మండలంలో పనులు చేయకుండా తొలగించే ప్రయత్నం చేయాలని మండలంలోని ప్రజా ప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా బల్మూరు మండలం జినుకుంట నుంచి పోలేపల్లి, ఉప్పునుంతల మండలం మామిళ్లపల్లి, దాసర్లపల్లి మీదుగా తెల్కపల్లి మండలం రామగిరి వరకు దాదాపు 6 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అప్పట్లో సదరు కాంట్రాక్టర్ దక్కించుకుని పనులు ప్రారంభించలేదు. పనులు ప్రారంభించకపోవడంతో ఈ మార్గం గుండా వెళ్లాలంటే జంకుతున్నారు. గత ప్రభుత్వంలో టెండర్ దక్కించుకున్న కనీస సమయం కేటాయించి అప్పటివరకు పనులు ప్రారంభించకపోతే వెంటనే తొలగించి ఇతరులకు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటీవల ఉప్పునుంతల మండల సర్వసభ్య సమావేశంలో ఈ మార్గం గురించి చర్చ జరగడం చర్చనీయాంశం అయింది. ఇప్పటికైనా అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకుని మండలంలో అధ్వాన్న స్థితిలో ఉన్న పంచాయతీరాజ్ రోడ్లపై దృష్టి సారించాలని, ఈ ప్రాంతవాసి కావడంతో మండలంపై పూర్తి అవగాహన కలిగిన వారు కావడంతో ప్రత్యేక దృష్టి సారించి మండలంలో అధ్వాన్న స్థితిలో నెలకొన్న పంచాయతీరాజ్ రోడ్లపై దృష్టి సారిస్తారని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల శివారు గ్రామమైన కొత్త రామ్‌నగర్ వాసుల కల నిజం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఘనంగా మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ జన్మదిన వేడుకలు

**మక్తల్ రూరల్, జూన్ 07 ప్రభాతవార్త :** మక్తల్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ పి. నరసింహాగౌడ్ జన్మదిన వేడుకలను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి స్వగృహంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు కేక్ కట్‌చేసి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ పి. నరసింహాగౌడ్ మాట్లాడుతూ పార్టీ నాయకులు తన జన్మదినాలు ఇంత ఘనంగా నిర్వహించినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ప్రస్తుతం కష్టకాలంలో ఉందని ఈ పరిస్థితుల్లో కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు కలిసికట్టుగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నాయకత్వం పార్టీ అభివృద్ధి కోసం పని చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ నివాసంలో తన అభిమానులు పెద్ద ఎత్తున పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మక్తల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్, జగ్గలి రాములు, పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు, తన అభిమానులు బిల్డర్ తాయప్ప, బండారి ఆనంద్, బండారి మల్లేష్, మోహన్‌రెడ్డి, వాకిటి వెంకటేష్, భూత్పూర్ నరేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జుట్ల శంకర్, చందాపురం అశోక్‌కుమార్‌గౌడ్, మహ్మద్ మహిన్మూద్, సాదిక్ మనన్, ఎలిగండ్ల బాలప్ప, వన్నెకారి రాజు, శివారెడ్డి, నరెందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాజీ మార్కెట్ ఛైర్మన్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## విద్యార్థులకు పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్
## తప్పనిసరిగా నమోదు చేయాలి : మండల విద్యాధికారి రామారావు

**ఉప్పునుంతల, జూన్ 07 ప్రభాతవార్త :** విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్ (పిఈఎన్) తప్పనిసరిగా నమోదు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు మండల విద్యాశాఖాధికారి రామారావు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్సీలో మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు పాఠశాల వదిలి వెళ్లేటప్పుడు జారీచేసే ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, బోనఫైడ్ సర్టిఫికెట్లపై విద్యార్థి పిన్ నంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఏడవ తరగతి పూర్తి చేసుకుని పాఠశాల వదిలి వెళ్లే విద్యార్థులకు బోనఫైడ్, టిసిలలో పిన్ నంబర్‌ను నమోదు చేయాల్సి ఉంటుందని, అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసుకుని ఆరవ తరగతి కోసం ఉన్నత పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల బోనఫైడ్ రికార్డు షీట్‌లపై విద్యార్థుల పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్‌ను తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంటుందని ఉపాధ్యాయులకు సూచించారు. 2023,24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పాసైన విద్యార్థుల మెమోలపై విద్యార్థుల పిన్ నంబర్‌ను ముద్రించనున్నట్లు పేర్కొన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులకు పిన్ నంబర్‌ను కేటాయించాలని సూచించారు. నూతనంగా పాఠశాలల్లో వేరే విద్యార్థులకు అడ్మిషన్ రికార్డులలో హాజరు పట్టికలలో పిన్ నంబర్‌ను తప్పనిసరిగా నమోదు చేయాలని వివరించారు. దీనిద్వారా విద్యార్థులు దేశంలో ఎక్కడ విద్యనభ్యసించిన పిన్ నంబర్ ద్వారా వారి వివరాలను తెలుసుకోవచ్చున్నారు. మధ్యలో బడి మానేసిన విద్యార్థులను సైతం గుర్తించుటకు పిన్ నంబర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఒక పాఠశాలలో చదివి మరో పాఠశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులను సైతం గురించి ఎక్కడో ఒకచోట వారి చదువును కొనసాగించేందుకు పిన్ నంబర్ ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ, పంచాయతీరాజ్ ప్రైవేట్, ఎయిడెడ్, పాఠశాలల యాజమాన్యాలతో పాటు అన్ని సంక్షేమ గురుకుల పాఠశాలలు, కస్తూర్బా విద్యాలయాలు, మోడల్ స్కూల్స్, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్, సెంట్రల్ స్కూల్స్ ఇతర అన్ని విద్యా సంస్థల్లో అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు పిన్ నంబర్‌ను కేటాయించి యు డైస్‌లో అప్డేట్ చేయాల్సిందిగా మండల విద్యాశాఖాధికారి రామరావు సూచించారు.

## శ్రీలక్ష్మీ నరసింహ ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి జూన్ 7 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో నూతన శ్రీ లక్ష్మీ నరసింహ ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ షాప్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే కి ఎంపీటీసీ గోవిందు రెడ్డి, షాప్ యజమాని కళ్యాణ్ కుమార్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చిఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడ్, ఎంపీపీ విజయ్ జెడ్పిటిసి రాజశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, మండలం సర్పంచ్ సంఘం మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాము, ఆలీ, తాయప్ప, హరిప్రసాద్ గౌడ్ తిక్కన, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, భాస్కర్ , ఆనంద్, ఖాజా, రామకృష్ణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




పేష్టి సైడ్ శాపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## గుర్రాల దాడిలో
## ఒకరికి తీవ్ర గాయాలు..

**మహ్మదాబాద్, జూన్ 07 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముకర్లబాద్ గ్రామానికి రెండు రోజుల క్రితం ఎక్కడి నుండో మూడు గుర్రాలు వచ్చాయి. అయితే ఆ గుర్రాలు రోడ్డుపై హల్చల్ చేస్తూ రోడ్డు గుండా వెళ్తున్న ప్రజలపై దాడి చేస్తున్నాయి. శుక్రవారం రోడ్డుపై వెళ్తున్న గొల్ల కృష్ణయ్య కుమారుడు రోడ్డుపై వెళ్తుండగా అతనిపై దాడిచేసి అతని కుడి చేతిని విచక్షణ రహితంగా కరిచాయి. అటుగా వెళుతున్న కొందరు అతడిని గుర్రాల దాడినుండి తప్పించారు. దీనిపై అధికారులు స్పందించి గుర్రాలను ఎక్కడికైనా తీసుకెళ్లాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## శేరుపల్లి(బి) శివారులో
## కారు-ఆటో ఢీ : పలువురికి గాయాలు..!!

**-బాలుడి పరిస్థితి విషమం..ఉస్మానియాకు తరలింపు..**

**భూత్పూర్, జూన్ 7, ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ పరిధిలోని శేరుపల్లి(బి) శివారులో జాతీయ రహదారి-44పై శుక్రవారం సాయంత్రం కారు-ఆటోను ఢీకొట్టిన సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి స్వల్ప గాయాలు కాగా, ఇందులోనే ప్రయాణిస్తున్న బాలుడికి తలకు తీవ్రగాయం కాగా, పరిస్థితి విషమించడంతో బాలుడిని హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. భూత్పూర్ నుంచి భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన ఆటోలో ఇదే గ్రామానికి చెందిన ఐదారుగురు ప్రయాణీకులకు ఎదురుగా హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపుకు వేగంగా వస్తున్న కారు ఢీకొట్టగా ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఇందులో ప్రయాణించే బాలుడికి తల పగిలి తీవ్ర రక్తస్రావం కాగా, పరిస్థితి విషమించడంతో బాలుడిని ఉస్మానియాకు తరలించారు. విషయం తెల్సుకున్న భూత్పూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## ఎక్సైజ్ శాఖ పరిధిలో విస్తృతంగా దాడులు

**కల్వకుర్తిటౌన్, జూన్ 07 ప్రభాతవార్త:** కల్వకుర్తి ఎక్సైజ్ పరిధిలో నాటుసారా తయారుపై విస్తృతంగా ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. అక్రమంగా సారా బెల్లం తరలింపుపై ఆ శాఖ పరిధిలో కల్వకుర్తి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కుర్మిద్ద గేటు వద్ద అక్రమంగా తరలిస్తున్న బెల్లాన్ని పట్టుకున్నారు. ఈఎస్‌డి. గాయత్రి ఆదేశాలతో బెల్లాన్ని అక్రమంగా తరలిస్తున్న కారును ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే. హైదరాబాద్ గంజ్ మార్కెట్ నుంచి కారులో అక్రమంగా తరలిస్తున్న కారును పట్టుకొని తనిఖీ చేయగా కారులో 12 బ్యాగుల్లో 360 కిలోల బెల్లాన్ని, 40 కిలోల అల్లం, నాలుగు లీటర్ల నాటుసారాను తరలిస్తున్నారని కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ జె.వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టుకున్న బెల్లం, అల్లం, కారు విలువ రూ.3లక్షలు ఉంటుందన్నారు. కొత్తపల్లి తండాకు చెందిన కాట్రావత్ రవి, వెంకటాపూర్ తండాకు చెందిన జగన్‌నాయక్‌లపై కేసు నమోదు చేశారు. ఎక్సైజ్ దాడుల్లో సీఐ శంకర్‌తో పాటు మహేష్, నార్య, రఘు, భిక్షపతిలు పాల్గొన్నారు.

## మండలంలో కమలం వికాసం..



**బిజెపి మండల అధ్యక్షులు కుర్వ కృష్ణ**

**మహ్మదాబాద్,జూన్ 07 ప్రభాతవార్త :** నూతన మండలంలో కమలం పార్టీ మంచి జోష్ అందుకుంది. ఉమ్మడి గండీడ్ మండలంగా ఉన్నప్పుడు మహ్మదాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో బిజెపి తక్కువగా ఉండేది. కార్యకర్తలు సైతం తక్కువే. అలాంటి గ్రామాల్లో నూతన మండలంలో బిజెపి అధ్యక్షుడిగా కుర్వ కృష్ణ ఎన్నికైన రోజు నుండి ప్రజల్లో ఉండడం పార్టీ ఇచ్చిన అనేక కార్యక్రమాలు చేస్తూ పార్టీని ప్రతి పోలింగ్ బూత్‌స్థాయి వరకు తీసుకుపోవడం వల్లే బిజెపి పుంజుకుంది. గత శాసనసభ ఎన్నికల్లో సైతం మంచి ఓటింగ్ వచ్చింది. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో మండల పరిధిలోని అన్నరెడ్డిపల్లి, మొకర్లబాద్, షేక్‌పల్లి తప్ప మిగతా అన్ని గ్రామాల్లో బిజెపి లీడ్ వచ్చింది. తన సొంత గ్రామంలో అయితే 560 ఓట్లు లీడ్ ఇచ్చింది. టోటల్‌గా మండల పరిధిలో బిజెపి 895 ఓట్ల మెజార్టీతో 44.17 శాతం ఓట్లు అధికార పార్టీని ఖంగు తినిపించిన ఘనత నూతన కార్యవర్గానికి మండ అధ్యక్షుడు కృష్ణ వారి మిత్ర బృందం రానున్న రోజుల్లో పార్టీ ఇంకా మెరుగైన ఫలితాలను చూస్తారన్నారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన ప్రణతి సిందేకి పలువురి అభినందనలు

**సత్కారము చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్**

**వనపర్తి ప్రతినిధి జూన్ 7 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా ఆప్పాయిపల్లి గ్రామానికి సంబంధించిన పత్రికా విలేఖరి, న్యాయవాది అయిన మాధవరావు కుమార్తె ప్రణతి సిందేకు ఎం.బి.బి.ఎస్ లో సీటు వచ్చిందని తెలిసి శుక్రవారం నాడు అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు వారి స్వగృహంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఇంతకుముందు కూడా ఇంటర్లో మంచి మార్కులు సాధించిన ఈ విద్యార్థినికి ఐక్యవేదిక సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ, విద్యాప్రర్తి అయిన వనపర్తిలో మంచి విజ్ఞులు అయిన విద్యార్థులు మంచి మార్కులతో వనపర్తి పట్టణానికి, జిల్లాలకు పేరు తెస్తున్నారని వారిని ప్రోత్సహిస్తూ అఖిలపక్ష ఐక్యవేదిక పలుమార్లు సన్మానం చేయడం జరిగింది. ఇకముందు కూడా సన్మానాలు చేయడం జరుగుతుందని, విద్యార్థులను, విద్యార్థినీలను ప్రోత్సహించడంలో ఐక్యవేదిక ముందుంటుందని మంచి మార్కులు, సీట్లు వచ్చిన ప్రతి విద్యార్థిని, ప్రోత్సహిస్తూ వారిని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఐక్యవేదిక కోరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అద్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు రమేష్, గోపాలకృష్ణ, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, నాయకులు శివకుమార్, ఆనంద్, బొడ్డుపల్లి సతీష్, మాధవరావు, వారి శ్రీమతి , తదితరులు పాల్గొన్నారు.



## వీపనగండ్ల మత్స్యపాలకవర్గం ఎన్నిక







**వీపనగండ్ల జూన్ 7 ప్రభాతవార్త :** వీపనగండ్ల మత్స్యశాఖ పారిశ్రామిక సంఘానికి శుక్రవారం నాడు 9 మంది ఎన్నికైన డైరెక్టర్లు పాలకవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అని ఎన్నికల అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ వీపనగండ్ల మత్స్యపారిశ్రామిక సంఘానికి గత వారం రోజుల నుండి ఎన్నికలు అవసరాలకు సంబంధించి నిర్వహణ చేయడం జరిగిందని అయితే గురువారం నాడు ఎన్నికల నిర్వహణకు సంబంధించి తొమ్మిది మంది డైరెక్టర్లను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అందులో ఇద్దరు మహిళలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అయితే శుక్రవారం పాలకవర్గ కార్య నిర్వహణ తో పాటు డైరెక్టర్లను ఎన్నుకున్నారు. పాలకవర్గ అధ్యక్షులు నక్క వెంకటస్వామి ఉపాధ్యక్షులుగా సగనమోని వెంకటయ్య కార్యదర్శిగా సిహెచ్ సాయి బాబు ఎన్నిక కాగా డైరెక్టర్లుగా ఎస్ గంగమ్మ ఆరు బుడ్డమ్మ సి ఇదన్న ఎన్ కురుమూర్తి ఏ నరసింహ ఆరు మౌలాలి ఎన్నిక అయినట్లు శ్రీనివాసులు తెలిపారు. ఎన్నికల అయిన అధ్యక్ష కార్యదర్శు ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మత్స్యశాఖ సబ్యులు తమపైన ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మత్స్యశాఖ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## జిల్లాలో టీజీపిఎస్‌సి గ్రూప్-1 వ్రాత పరీక్ష జరిగే కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**పరీక్షా కేంద్రాల వద్ద 105 మంది పోలీస్‌లతో**

**పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు జిల్లా ఎస్పీ రితిరాజ్ వెల్లడి**



**గద్వాల ప్రతినిధి జూన్ 7 ప్రతినిధి:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ టిజిపిఎస్‌సి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున అన్ని రకాల భద్రతపరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ రితిరాజు అన్నారు. జోగుళాంబ గద్వాల్ జిల్లాలో ఈ నెల 9వ తేది నాడు టీజీపీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల దగ్గర ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా 105 మంది పోలీసు సిబ్బందితో పకడ్బందీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలు గద్వాల్ టౌన్ 11, గద్వాల్ రూరల్ 1, ఎర్రవల్లి 2 కలవు. మొత్తం 5231 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నరని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో తేది 09.06.2024 నాడు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. కావున పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 100 మీటర్ల వరకు ప్రజలు గూమిగూడ వద్దు అన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మూసి వేయాలని, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్స్ పెట్టరాదు. అభ్యర్థులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ పరీక్ష సమయానికి 1 గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా ఎస్పీ సూచించారు.అభ్యర్థులు తమ వెంట పరీక్ష హాల్ టికెట్, బబ్లింగ్ బ్లూ, బ్లాక్ పెన్స్ మాత్రమే తీసుకురావాలని సూచించారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్ మాస్ కాపీయింగ్ చేసినట్లు తేలితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## విద్యుదాఘాతానికి గురై పాడి గేదే మృతి



**వెల్దండ, జూన్ 07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన పొనుగోటి నవీన్‌రావుకు చెందిన గేదే శుక్రవారం సాయంత్రం తన వ్యవసాయ పొలంలో మేత మేస్తుండగా అక్కడ ఉన్న విద్యుత్ వైర్లకు తగిలి గేదే అక్కడికక్కడే మృతి చెందినది. మృతి చెందిన గేదే విలువ సుమారు రూ.1.50లక్షల వరకు ఉంటుందని రైతు తెలిపాడు. ప్రభుత్వ పరంగా రైతును ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## పోలీస్ చెక్ పోస్టు ఏర్పాటు...

**వెల్దండ, జూన్ 07 ప్రభాతవార్త:** మండలంలోని హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై కొట్ర చౌరస్తా వద్ద పోలీస్ చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఆవులు, గేదేలను అక్రమంగా హైదరాబాద్‌కు తరలించకుండా శుక్రవారం సాయంత్రం పోలీస్ చెక్‌పోస్టును ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ రవి తెలిపారు. ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద వాహనాలను హెడ్ కానిస్టేబుల్ శంకర్‌రెడ్డి, సిబ్బంది కృష్ణ క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**వెల్దండ, జూన్ 07 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఉపాధ్యాయులు రాజశేఖర్ అన్నారు. వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బడి బాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులతో పాటు దుస్తులు, మధ్యాహ్నా భోజన వసతి కల్పన ఉంటుందన్నారు. విద్యార్థులందరు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ పొంది తమ బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు.

### గొలుసుకట్టు కాలువల దుస్థితి ఇలా...

## సాగునీరు ముందుకు సాగేదెలా..?

**కాలువల వైపు చూడని ఇరిగేషన్ అధికారులు**



నిండుకుండలా చెక్ డ్యామ్



గొలుసుకట్టు కాల్వ ద్వారా వృధాగా పోతున్న సాగునీరు

**చిన్నచింతకుంట, జూన్ 07 ప్రభాతవార్త :** వర్షాకాలం ప్రారంభమై తొలకరి వర్షాలు కురుస్తుండడంతో వ్యవసాయ పనులను రైతులు శ్రీకారం చుడుతున్నారు. కానీ చెరువులు నింపే గొలుసుకట్టు కాలువలు అద్వానంగా మారడంతో చెరువులకు సాగునీరు చేరడం ప్రశ్నార్థకంగా మారింది. ప్రతి ఏటా గొలుసుకట్టు కాలువలలో ముండ్ల పొదలు, పిచ్చిమొక్కలు తొలగింపు, కాలువ కరకట్ట మరమ్మతులు చేపట్టకపోవడంతో చెరువులకు సాగునీరు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలు అద్వానంగా మారిన నీటి పారుదల శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మండలంలో రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి కాలువలు వరద నీటితో నిండుకున్నాయి. కానీ గొలుసుకట్టు కాలువలు ముళ్లపొదలు, పిచ్చి మొక్కలతో నిండి ఉండడంతో వరదనీరు కాలువ కరకట్ట కోతకు గురై వరద నీరు అంతా ఊకచెట్టువాగు పాలైంది. వడ్డెమాన్ సమీపంలోని కద్లాల్ నుంచి కాలువలు అద్వానంగా మారాయి. గత సంవత్సరం కూడా సాగునీరు కాలువల ద్వారా వెళ్లకుండా వృధాగా వ్యవసాయ పొలాల నుంచి ఊకచెట్టు వాగులోకి చేరుకుంది. ముండ్ల పొదలు, పిచ్చి మొక్కలను తొలగించేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు ఎందుకు చొరవ చూపడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి కూలీల ద్వారా కాలువలోని ముళ్లపొదలు, పిచ్చి మొక్కలను తొలగింపు చేపడితే బాగుండేదని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాలువలలో వరద నీటిమట్టం ఎక్కువ కావడంతో కాల్వ కట్టలు తెగిపోయి వృధాగా వ్యవసాయ పొలాల్లోకి చేరుకుంటుందని తద్వారా చెరువులకు సాగునీరు రాక చెరువు కింద ఆయకట్టు సాగు ప్రశ్నార్థకంగా మారుతుందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా నీటి పారుదల శాఖ అధికారులు మండలంలోని గొలుసు కట్టు కాలువలపై దృష్టి సారించి మరమ్మతులతో పాటు కాలువలలోని ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను తొలగింపు చేపట్టాలని రైతన్నలు కోరుతున్నారు.

నిండుకుండలా చెక్ డ్యాం...

వేసవి తాపానికి చెక్‌డ్యాంలోని నీరు ఆవిరైపోయి భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభంతో కురుస్తున్న తొలకరి వర్షాలకు మన్నెవాగులోకి వరదనీరు చేరుకోవడంతో శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద ఉన్న చెక్‌డ్యాంలోకి వరద నీరు చేరుకుని మంతటి పారుతుంది. చెక్‌డ్యామ్ నిండుకుండలా మారడంతో చుట్టుపక్కల బోరు బావులలో అడుగంటిన భూగర్భ జలాలు ఒకసారిగా భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో రైతన్నలు వరి సాగుకు సిద్ధమవుతున్నారు.

## జిల్లా సరిహద్దు గుండా పశువుల అక్రమ రవాణాను కట్టడి..

**అనుమతి లేకుండా మూగజీవాలను**

**అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు ...!**

**చేయడానికి జిల్లాలో**

**మూడు చెక్ పోస్టులు ఏర్పాటు...!**

**అక్రమంగా పవువులు తరలిస్తున్నట్లు సమాచారం**

**ఉన్నచో పోలీసులకు తెలియచేయాలి...!**

**వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి**



**వనపర్తి ప్రతినిధి జూన్ 7 ప్రతినిధి :** పశువులను ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దృష్టికి వస్తే సంబంధిత పోలీసులకు, 100, లేదా కంట్రోల్ రూమ్ 6303923200 కు సమాచారం అందించాలే తప్ప, స్వయంగా వెళ్లి అక్రమంగా అడ్డుకోని గొడవలు సృష్టించినట్లయితే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, ఒక ప్రకటనలో తెలియజేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉన్నందున, పోలీసులు, పశుసంవర్ధక వవాఖ అధికారుల సమన్వయంతో జిల్లాలో మూడు చెక్ పోస్టలను నిర్వహించి ఎలాంటి అక్రమ తరలింపునకు పాల్పడకుండ ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బక్రీద్ పండుగను శాంతి పూర్వకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి ప్రణాళికలతో కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో గోపాల్పేట మండలంలోని బుద్దారం గండి దగ్గర పెద్దమందడి మండలం నేషనల్ హైవే మోజర్ల దగ్గర, పెబ్బేరు బైపాస్ దగ్గర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రధాన పశువుల సంతలో పశువుల రవాణాకు కావాల్సిన అనుమతి పత్రాలు తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని వాటిపై క్రమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. వధశాలకు అనుమతి లేని పవువులకు, దూడలు, గోవులను అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని పశువుల వ్యాపారులు ఈ సున్నితమైన అంశాన్ని గమనించాలన్నారు. పశువులను ఒక చోట నుండి మరోక చోటికి తరలించడానికి పశువైద్యధికారి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా వెంట ఉండాలన్నారు. పశువుల సంతలో కొనుగోలు చేసిన పశువులను తీపుకొని వస్తున్నట్లయితే వాటిని అమ్మినా వారి వివరాలు, సంబంధిత పశువైద్యాధికారి ధ్రువీకరించిన ఆరోగ్య, రవాణాకు అనుమతి పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రవాణా చేస్తున్న సమయంలో పశువులకు ఎలాంటి హాని తలపెట్టిన, హింసించిన చట్టప్రకారం తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు, పశుసంవర్ధక శాఖ అధికారులకు ఉంటుంది. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలు చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. పండుగలు పూర్తయ్యే వరకు అదనంగా పెట్రోలింగ్ వాహనాలతో జిల్లా అంతటా నిఘా పెట్టినట్లు తెలిపారు. జిల్లా ప్రజలకు సంపూర్ణ వాంతి పూర్వకమైన వాతావరణం కల్పించేందుకు జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారన్నారు. శాంతి భద్రతల సమస్యలులేని జిల్లాగా గుర్తింపు పొందడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో జిల్లా అభివృద్ధికి తోడ్పడాలన్నారు.

## బడిబాటలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు



గుట్టమీద తండాలో బడిబాట కార్యక్రమం

**ఉప్పునుంతల,జూన్ 07 ప్రభాతవార్త :** ప్రతిరోజు విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ అప్డేట్ చేయించి బడికి రాని పిల్లలను గుర్తించి బడిబాట కార్యక్రమం ద్వారా బడిలో చేర్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా రెండోరోజైన శుక్రవారం మండలంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల, వెల్టూరు, పెనిమిళ్ల, కొరటికల్, పిరట్వాన్‌పల్లి, గువ్వలోనిపల్లి, సదగోడు, లక్ష్మాపూర్, అయ్యావారిపల్లి, తాడూరు, మామిళ్లపల్లి, మొల్గర తదితర గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఇంటింటికి వెళ్లి బడి ఈడుపిల్లలను, బడి ఈడు కలిగి బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను ఒప్పించారు. ఆయా గ్రామాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఛైర్మన్లు, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు సమిష్టిగా కలిసి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పిస్తే వారికి అందిస్తున్న విద్యా, ప్రాధాన్యతను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ, మధ్యాహ్నా భోజనం పథకం తదితర అంశాలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. తమ తమ పాఠశాలలో చేర్పిస్తే తమ పిల్లలకు నాణ్యమైన విద్యనందిస్తామని ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులకు, గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం నిర్దేశించిన అంశాలను రోజువారి కార్యక్రమ లక్ష్యాల సాధన దిశగా సిబ్బందితో కలిసి అంతా కృషి చేస్తున్నామన్నారు. కార్పోరేట్ విద్యకు ధీటుగా గ్రామీణ ప్రాంత పాఠశాలలకు మౌలిక వసతులను కల్పిస్తూ మెరుగైన ఫలితాల సాధనలో చేయూతనిస్తుందన్నారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అనుభవం కలిగిన అధ్యాపకులచే అందించడం జరుగుతుందన్నారు. బోధన అభ్యసన ప్రక్రియలో బట్టి కొట్టే విధానం కాకుండా పరిశీలనతో కూడిన వృత్యాంతర గుణాత్మకమైన విద్యనందించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు.

## అంటు వ్యాధులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**పాన్‌గల్ జూన్ 7 ప్రభాతవార్త :** గ్రామాల్లో క్షయ, టిబి లాంటి అంటు వ్యాదులను అరికట్టేందకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్ ఎల్ హెచ్ పి డాక్టర్ మైథిలీ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కేతేపల్లి, అన్నారం, మహమదాపూర్ గ్రామాల్లో క్షయవ్యాధి, టిబి అనుమానితుల సర్వే నిర్వహించి కల్లె (తెమ్మడ) సహకరించారు అనంతరం వారు మాట్లాడుతూ క్షయ టిబి వ్యాదులు అంటువ్యాధులు అని రెండు వారాలకు మించి దగ్గు స్వల్ప కాలంలో బరువు తగ్గటం తెమ్మడలో రక్తం పడటం రాత్రి వేళల్లో చెమటలు పట్టడం వంటి లక్షణాలు కలిగిన వారు వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు వ్యాధి సోకిన వారు దగ్గిన తుమ్మిన ఒకరి నుంచి ఒకరికి సోకే ప్రమాదం ఉంటుందన్నారు.పరీక్షల నిర్వహించుకున్న వారికి వ్యాధి నిర్ధారణ జరిగితే ఆరు మాసాల పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనుమానితులు వెంటనే పరీక్షలు నిర్వహించుకుని మందులు ఉచితంగా వాడి క్షయ వ్యాధులు నిర్మూలించేందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రామ్‌చందర్ సతీష్ ఏఎన్ఎమ్‌లు శ్రీలక్ష్మి రేవతి ఆశా కార్యకర్తలు కవిత చిన్నమ్మ ప్రమీల భాగ్యమ్మ సువర్ణ తదితరులు పాల్గొన్నారు. అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మైథిలి సహకరించాలని ఎమ్ఎల్‌హెచ్ పి డాక్టర్ మైథిలీ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కేతేపల్లి అన్నారం మహమదాపూర్ గ్రామాల్లో క్షయవ్యాధి అనుమానితుల సర్వే నిర్వహించి కల్లె (తెమ్మడ) సేకరించారు అనంతరం వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి అంటువ్యాధి అని రెండు వారాలకు మించి దగ్గు స్వల్ప కాలంలో బరువు తగ్గటం తెమ్మడలో రక్తం పడటం రాత్రి వేళ్లలో చెమటలు పట్టడం వంటి లక్షణాలు కలిగినవారు వెంటనే సమీప నిర్వహించుకోవాలని సూచించారు. వ్యాధి సోకిన వారు దగ్గిన తుమ్మిన ఒకరి నుంచి ఒకరికి సోకే ప్రమాదం ఉంటుందన్నారు. పరీక్షల నిర్వహించుకున్న వారికి వ్యాధి నిర్ధారణ జరిగితే ఆరు మాసాల పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనుమానితులు వెంటనే పరీక్షలు నిర్వహించుకుని మందులు ఉచితంగా వాడి క్షయ బ్యాధులు నిర్మూలించేందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రామ్‌చందర్ సతీష్ ఏఎన్ఎమ్‌లు శ్రీలక్ష్మి రేవతి ఆశా కార్యకర్తలు కవిత చిన్నమ్మ ప్రమీల భాగ్యమ్మ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలు పరిష్కరించాలని జెడ్పీ చైర్మన్‌కు వినతి...



జడ్పీచైర్మన్ లోకనాథ్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న డబుల్ బెడ్‌రూమ్ కాలనీవాసులు

**వనపర్తి ప్రతినిధి జూన్ 7 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మిషన్ భగీరథ మంచినీటి సమస్య పరిష్కారానికి, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి జిల్లా పరిషత్ నుండి నిదులు మంజూరు చేయాలని డబుల్ బెడ్రూం కాలనీవాసులు జడ్పి చైర్మన్ ఆర్.లోక్‌నాత్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయానికి కాలనీవాసులు వెళ్లి చైర్మన్ దృష్టికి బడుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. కాలనీలో కొన్ని సమస్యలను వివరించారు. కాలనీలో కొన్ని బ్లాకులకు మాత్రమే మిషన్ భగీరథ మంచినీటి సౌకర్యం ఉందని, మిగతా బ్లాక్‌లకు మంచినీటి సౌకర్యం లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, సిసి రోడ్లు, విధిలైట్ల సమస్య ఉందని చెప్పారు. సెప్టిక్ ట్యాంక్ లేక బహిర్భూమికి పొలాల్లోకి వెళ్తున్నారని, రాత్రి సమయాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ దృష్టికి తెచ్చారు. లబ్ధిదారులకు బడుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించిన మంచినీటి సౌకర్యం,డ్రైనేజీ సమస్య ఉండడంతో లబ్ధిదారులు డబుల్ బెడ్రూం కాలనీకి రావడం లేదని, వనపర్తి పట్టణంలోనే అద్దెకు ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. జెడ్పి నిధులు కేటాయించిన మిషన్ భగీరథ పనులు, సెప్లిక్ ట్యాంక్ పనులు ప్రారంభించి కాలనీ సమస్యలు పరిష్కరించాలని జెడ్పి చైర్మన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సుధాకర్ రెడ్డి, మండ్ల రాజు, సాయిలీల, మునిరుద్దీన్, శ్రీనివాసులు, వినోద్, గౌడ్ , రాజేశ్వరి, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్లు రికవరీ బాధితులకు అందజేత



**అలంపూర్ జూన్ 7 ప్రభాతవార్త :** సెల్ ఫోన్ పోగొట్టుకున్న బా ధితులకు సీఈఐఆర్ పోర్టలన ఆధారంగా గుర్తించి అట్టి సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజే సినట్లు ఎస్సై చం ద్రకాంత్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని పోలీసు స్టేష న్లో రికవరీ చేసిన సెల్ ఫోన్లను బాధితులకు అందజేశారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారిలో బాధితులు సౌదరాణి, నాగమణి, సుబ్బు,జనార్దన్,తిమ్మప్ప రాజు, లేజీ అసుర సుల్తాన్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్సై పోలీసు సిబ్బందిని అభినందించారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



**అలంపూర్ జూన్ 7 ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం పుల్లూరు టోల్ ప్లాజా సమీపంలో జాతీయ రహదారి పై శుక్రవారం ఈ సంఘటన చోటచేసుకుంది. స్థానికులు తెలిసిన వివరాల మేరకు బైక్ బీద వ్యక్తి రోడ్డు క్రాస్ చేస్తుండగా టీజీఎస్ ఆర్టీసీ బస్సు ఢీకోట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి. మృతి చెందిన వ్యక్తి అలంపూర్ మండలం కోనేరు గ్రామానికి చెందిన వీరన్న నాయుడు 50 సంవత్సరాలు వ్యక్తిగా గుర్తింపు. ఘటన సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు



**పాన్‌గల్ జూన్ 7 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కేతేపల్లి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్ అన్నారు. ప్రొపెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి తాండాల్లో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు ఉచిత పాఠ్యపుస్తకాలు దుస్తులు మధ్యాహ్న భోజనం ఎస్సీ, ఎస్టీ బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రైవేటు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన బోధన అందుతుందని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు సహకరించి ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు శాంతమ్మ, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్యా నాయక్, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డీఈసెట్ నోటిఫికేషన్ విడుదల

## ఈనెల 30 వరకు దరఖాస్తుకు అవకాశం

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 07 ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ ప్రవేశ పరీక్ష రాయడానికి తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలోని అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహబూబ్‌నగర్ జిల్లా విద్యా శిక్షణా సంస్థ ప్రిన్సిపల్ ఒక ప్రకటన విడుదల చేశారు. డీఈఈసెట్ 2024 ద్వారా 2024,26 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ పొందేందుకుగాను 2024 సెప్టెంబర్ ఒకటో తారీఖు నాటికి 17 సంవత్సరాలు నిండి ఉండాలని తెలిపారు. కంప్యూటర్ బేస్ట్ ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు అర్హత గల విద్యార్థులందరూ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్, డైట్ కళాశాల ప్రిన్సిపల్ మహ్మద్ సిరాజుద్దిన్ తెలిపారు.

## పామాయిల్ రైతులను ఆదుకోవాలి

**కోయిల్‌కొండ,జూన్ 07 ప్రభాతవార్త :** పామాయిల్ రైతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మండలంలోని కొత్లబాద్ గ్రామానికి చెందిన రైతు దాయపల్లి మమతా రాజిరెడ్డిలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. పామాయిల్ రైతులకు ప్రభుత్వం నుంచి వస్తున్న ప్రోత్సాహకాలు అందడం లేదన్నారు. పామాయిల్ తోటల పెంపకం నిర్వహణ కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఎకరాకు 4200 ఇవ్వడం జరుగుతుండేది. రెండు సంవత్సరాలు కావస్తున్నా పామాయిల్ రైతులకు నిర్వహణ డబ్బులు రావడం లేదని, రైతు మమతా రాజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తోటల నిర్వహణ కోసం ప్రభుత్వం అందించే రూ. 4200లు వెంటనే రైతు ఖాతాల్లో జమ చేయాలన్నారు. ప్రస్తుతం వానాకాలం ప్రారంభమైందని పామాయిల్ తోటల పెంపకానికి ఎరువులు వేసుకోవడానికి రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించాలని మండల రైతులు ప్రభుత్వానికి, అధికార యంత్రాంగాన్ని కోరుతున్నారు.

## ట్రాక్టర్ క్రింద పడి వ్యక్తి మృతి....

**అచ్చంపేట, జూన్ 07 ప్రభాతవార్త:** బల్మూర్ మండలం మైలారం గ్రామానికి చెందిన కటికేర్ల చంద్రయ్య (45) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఢీకొట్టి మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. కటికేర్ల చంద్రయ్య తన మేకలను గ్రామ సమీపంలో మేపడానికి వెళ్తుండగా అంబగిరి గ్రామానికి చెందిన సైదులు తన ట్రాక్టర్ నడుపుకుంటూ మైలారం వైపు ప్రయాణిస్తుండగా ట్రాక్టర్ టైర్ పంక్చర్ కావడంతో అదుపు తప్పి మేపలు కాస్తున్న చంద్రయ్యను అదుపు తప్పి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన చుట్టు ప్రక్క వారు పోలీసులకు సమాచారమివ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య అలివేలతో పాటు ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. ప్రభుత్వ పరంగా చంద్రయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి...

**వెల్దండ, జూన్ 07 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభం నాటికి ఉపాధ్యాయులు విద్యార్థులకు మౌళిక వసతుల కల్పన సాధనకు కృషి చేయాలని ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శంకర్‌నాయక్‌తో కలిసి ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గ్రామాల్లోని విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వ పాఠశాలలకు చేరే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాలల అభివృద్ధికి రూ.20వేలు కేటాయించిందని, అట్టి నిధులతో పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

## అథ్లెటిక్స్ క్రీడల్లో పతకాలు సాధించిన క్రీడాకారుడు

**చిన్నచింతకుంట,జూన్ 07 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతం నుంచి క్రీడల్లో రాణించి మండల, జిల్లా స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడలో రాణిస్తున్నాడు. వరంగల్ పట్టణం హనుమకొండలోని రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడల్లో చక్కని ప్రతిభ కనబర్చి మూడు పతకాలను అల్లిపూర్ గ్రామ క్రీడాకారుడు నవీన్ సాధించాడు. ఈనెల 6,7 తేదీలలో వరంగల్ పట్టణంలోని హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2024 పోటీలలో భాగంగా సీనియర్ కేటగిరిలో డే కతలోన్ విభాగంలో చక్కటి ప్రతిభ సాధించి మొదటి విజేతగా నిలిచి బంగారు పతకాన్ని సాధించాడు.110 మీటర్ల హార్డ్ డీల్స్ విభాగంలో తృతీయ విజేతగా నిలిచి కాంస్య పతకాన్ని సాధించాడు. 400 మీటర్ల రిలే రన్నింగ్ విభాగంలో విజేతగా నిలిచి రజత పతకాన్ని సాధించాడు. గ్రామానికి చెందిన యువకుడు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రాణించి బంగారు, కాంస్య, రజత పతకాలను సాధించి గ్రామ పేరును రాష్ట్ర స్థాయిలో నిలిపిన క్రీడాకారుడు నవీన్‌ను గ్రామ మాజీ సర్పంచ్ రఘువర్ధన్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ విష్ణుచారితో పాటు గ్రామస్తులు అభినందించారు.

## గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

### ప్రిన్సిపాల్ డా. ఎస్. విద్యారాణి

**బిజినపల్లి,జూన్ 07 ప్రభాతవార్త :** టిజిపిఎస్‌సి నిర్వహించే గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. విద్యారాణి శుక్రవారం తెలిపారు. ఆదివారం ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు నిర్వహించే ఈ పరీక్షకు అభ్యర్థులను 10 గం.ల తర్వాత పరీక్ష హాల్‌లోకి పంపుటకు అనుమతి లేదని తెలిపారు. ఈపరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు మీ హాల్ టికెట్‌తో పాటు ఏదేని ఒక ఒరిజినల్ ఐడి ప్రూఫ్ (ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు మొదలైనవి)ను తీసుకురావాలన్నారు. పరీక్ష రాయడానికి బ్లాక్ అండ్ బ్లూ బాల్‌పెన్ మాత్రమే తెచ్చుకోవాలి. పరీక్ష హాల్‌లోకి సెల్‌ఫోన్లు, బ్లూటూత్, స్మార్ట్ వాచెస్, కాల్క్యులేటర్స్, లాగ్‌బుక్స్, మెహందీ, రింగ్స్, చైన్స్ ఇతరత్రా ఎలక్ట్రానిక్ డివైసెస్, గాడ్ బెల్టు మొదలైన వాటికి అనుమతి లేదన్నారు. షూస్ వేసుకుని పరీక్షకు రాకూడదు. మీ హాల్ టికెట్ మీద మీరు మూడు నెలల్లోపు దిగిన పాస్ ఫొటోసైజ్ ఫొటోను స్టిక్ చేసుకుని రావాలని తెలిపారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలను అందజేయాలి

### మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి

**లింగాల,జూన్ 07 ప్రభాతవార్త :** వానాకాలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందజేయాలని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి ఫర్టిలైజర్ డీలర్లకు సూచించారు. శుక్రవారం మండలంలోని ఫర్టిలైజర్, సీడ్స్, విత్తన ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రైతులకు తప్పనిసరిగా రసీదులను ఇవ్వాలన్నారు. రైతులు తొందరపాటు విత్తనాలు వేసుకుంటే అధిక వర్షాలు పడి నష్టపోయే అవకాశం ఉందన్నారు. వర్షాలు చేసుకుని విత్తనాలు వేసుకోవాలని కోరారు. అదేవిధంగా లింగాల మండల కేంద్రంలోని విత్తనాల కొనుగోలుపై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సురేంద్రరెడ్డి, చీన్యానాయక్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు సన్మానం..

### శాంతినగర్‌లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ

**ఇటిక్యాల,జూన్ 07 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి భారీ మెజార్టీతో కాంగ్రెస్ ఎంపిగా మూడవసారి డా. మల్లురవి గెలుపొందిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా శుక్రవారం ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి నియోజకవర్గం నుండి అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శాంతినగర్‌లోని అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆయన క్యాంపు కార్యాలయంలో ఇటిక్యాల మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకులు రాధా, బజారన్నలు ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌ను వాలు శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారిని మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అభినందించారు.

## నిర్ణీత సమయంలోగా విద్యార్థులకు

## ఏకరూప దుస్తులు అందజేయాలి:డిపిఎం వెంకటేష్

**తెల్కపల్లి,జూన్ 07 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల పున: ప్రారంభమై నాటికి విద్యార్థుల ఏకరూప దుస్తులను ఆయా పాఠశాలలకు తప్పనిసరిగా అందించాలని మండల మహిళా సంఘాల సభ్యులకు డిపిఎం వెంకటేష్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో 10 పాఠశాలలకు సంబంధించిన 468 విద్యార్థుల ఏకరూప దుస్తులను మండల విద్యాధికారి ఎస్. చంద్రుడు చేతుల మీదుగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి చంద్రుడు మాట్లాడుతూ ఈ ఏకరూప దుస్తులను విద్యా సంవత్సరం పాఠశాలలు పున: ప్రారంభమయ్యే రోజున విద్యార్థులకు అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో డిపిఎం వెంకటేష్, మండల విద్యాధికారి చంద్రుడు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, నోడల్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, మహిళా సమాఖ్య ఎపిఎం నిరంజన్, సిసిఎస్ నిరంజన్, సుజాత, మమత, మహిళా సంఘాల సభ్యులు భాగ్యలక్ష్మి, విజయ, ప్రసన్న, లిచత, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లపై ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించాలి ...



మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ఇచ్చిన అదనపు కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి జూన్ 7 ప్రభాతవార్త :** జిల్లాలో ఎన్ని కుటుంబాలకు మిషన్ భగీరథ నీళ్ళు వస్తున్నాయి, ఎంత మోతాదులో వస్తున్నాయి ఇంకా నల్ల కనెక్షన్లు రాని కుటుంబాలు ఉన్నాయి అనే వివరాలను తెలుసుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వే చేయాల్సిందిగా ఆదేశించింది. ఇదే కార్యక్రమము పై శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్‌పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు ఇప్పటికే శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా మొబైల్ అప్లికేషన్ చేసే విధానం గురించి వివరించారు. ఈ మొబైల్ అప్లికేషన్ సర్వే కోసం జిల్లాలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీలను శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లకు సంబంధించి ప్రస్తుత పరిస్థితి తెలుసుకోవడానికి మొబైల్ అప్లికేషన్ ద్వారా పక్కాగా చేయాలన్నారు. సర్వేలో ప్రతి గ్రామం లేదా మున్సిపాలిటీలో ఎన్ని ఇళ్లకు మిషన్ భగీరథ కనెక్షన్లు ఉన్నాయి ఎన్ని ఇళ్లకు లేవు ఉన్న కనెక్షన్లలో ఎన్ని పనిచేస్తున్నాయి అనే సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.

ఈ సర్వే పారదర్శకంగా పూర్తి చేయాలని, మున్సిపాలిటీల్లో ఇంటింటికి ఎక్కువ కనెక్షన్లు ఉంటే ఇంట్లో సభ్యులు వివరాలను ఎంట్రీ చేయాలన్నారు. మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్లు, మేజర్ పంచాయతీల్లో ఎంపీడీఓ, ఎంపీఓలు మానిటరింగ్ చేయాలన్నారు. సమావేశంలో మిషన్ భగీరథ కార్యనిర్వహక ఇంజనీర్ మేఘా రెడ్డి, ఇంచార్జీ డిఆర్డీఓ నాగేంద్ర, జిల్లా పంచాయతీ అధికారి రమణ మూర్తి ఎంపీడీఓలు, ఎంపీఓలు . ఎఫ్ఏలు, పంచాయతీ కార్యదర్శులు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జోలికోస్తే ఊరుకోం...!

మొదటి పేజీ తరువాయి భాగం..

చేశారు. చెరువులు లోతు ఎక్కువ తీయడం వల్ల ప్రజలు అందులో పడి చనిపోవడం చూస్తున్నాం, మీ యొక్క లబ్ధి కొరకు మట్టిని తవ్వి అమ్ముకున్నది మీరు కాదా...

**పేద నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారు..** మీతో పని చేసిన ఓఎస్టీ ఇంట్లో పనిచేసే బినామీలు చదువుకున్న బీదవాళ్ళు అర్జీ పెట్టుకుంటే ఉద్యోగాలు ఇవ్వలేదు, మీతో పని చేసిన ఓఎస్డి, బినామీలు ఉద్యోగాలు అమ్ముకున్నారు. ప్రజలు అంటే విస్మరించే వ్యక్తి పదవి పోయిన తర్వాత ఓ చిన్న హోటల్లో కూర్చుని చాయ్ తాగడం చూస్తున్నాం గతంలో ఎప్పుడైనా ఇలా జరిగిందా అని అడుగుతున్నా, గత ఎప్పుడైనా ఇలా జరిగిందా అని అడుతున్నా, గత పది సంవత్సరాల్లో చేసింది అవినీతి తప్ప అభివృద్ధి కాదు అవినీతికి షర్టు పాయింట్ వేస్తే మీలాగానే ఉంటుంది అని అన్నారు.

**డబల్ బెడ్ రూమ్‌లో అంతా అవినీతి...!** వనపర్తి పట్టణంలో కట్టిన అన్ని డబల్ బెడ్ రూమ్‌లో అవినీతి పాల్పడ్డారు 223 బడల్ బెడ్ గతంలో పనిచేసిన మున్సిపల్ చైర్మన్ డబల్ బెడ్ రూంలు అమ్ముకున్నారు. రోడ్డు కటింగ్‌లో పోయిన బాధితులకు ఇవ్వకుండా తన చుట్టూ తిరుగుతున్న కొతారి నాయకులకి ఇచ్చి అమ్ముకున్నారు ప్రతిరోజు రోడ్డు కటింగ్‌లో పోయిన బాధితుల సంఖ్య మున్సిపాలిటీకి క్యూ కడుతున్నారు, పేద ప్రజలకు అన్యాయం చేసి వ్యాపారం చేసుకున్నారు. గతంలో అభివృద్ధి పేరుతో మీ నాయకుడు పనిచేసిన కాంట్రాక్టర్ కు 222 కోట్ల రూపాయల బాకీలు పెట్టి పోయాడు, అభివృద్ధి అంటే ప్రోసిడింగ్ కాపీలు తయారు చేసి ఇవ్వడం ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదు. మీ లాభం కొరకు కాంట్రాక్టర్ కి ఇచ్చి అసంపూర్తిగా పనులను మిగల్చారు, అదే పనులను రోడ్డు భవనాలను డిపార్ట్‌మెంట్ కి ఎందుకు ఇవ్వలేదు, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ప్రజలదనాన్ని కొల్లగొట్టారు. 2018లో మీ ఆస్తులు ఎంత 2024 లో ఆస్తి ఎంత అని అడుగుతున్నా , త్వరలో మీ పార్టీ భూస్థాపితం కావడం ఖాయం, రాబోయే ఎన్నికల్లో మీ పార్టీకి తరపున అభ్యర్థులు దొరకరు. మత సామరస్థుడు అన్న నువ్వు రోడ్ల విస్తీర్ణం పేరుతో గుడిలో, దర్గాలో, మజీదులు, రాత్రికి రాత్రి ధ్వంసం చేసినవ్, అని గుర్తు చేవారు. ఈ సమావేశంలో పట్టణ సమన్వయ కర్త లకాకుల సతీష్, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కౌన్సిలర్స్, చీర్ల సత్యం, విభూతి నారాయణ, జయసుధ మదు గౌడ్ నక్క రాములు చంద్రకళ ఎల్ఐసి కృష్ణ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ ఆదిత్య, వినోద్, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ అభివృద్ధికి కృషి చేస్తా శాంతినగర్‌లో భారీ ర్యాలీ

మొదటి పేజీ తరువాయి భాగం..

మెజార్టీ ఇచ్చామని కష్టపడిన ప్రతి కార్యకర్తకి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు అయ్యేలోపు మల్లమ్మ కుంట రిజర్వాయర్ పై సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో జీవో తెస్తానని తెలిపారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత రవాణాపరంగా ఈ ప్రాంతం చాలా వెనకబడి ఉందని కొత్తగా 8 బస్సులు రావడంతో పాటు మినీ బస్ డిపో ఏర్పాటుకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వందపడకల ఆసుపత్రిని పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి అలంపూర్ నియోజకవర్గంలో ప్రజలు మెజార్టీ ఇచ్చారని తెలిపారు. ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి వాళ్ల ద్వారా గ్రామాల్లో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారామి రెడ్డి, నాయకులు షేక్షావలి ఆచారి, జిల్లా మహిళ నాయకురాలు నాగ శిరోమణి, ఫైపాడ్ రామకృష్ణారెడ్డి, ఎర్రవల్లి మాజీ సర్పంచు కాంగ్రెస్ యూత్ నాయకులు జోగుల రవి, ఆయా మండల అధ్యక్షులు రుక్మానందరెడ్డి, జగన్మోహన్ నాయుడు, అడ్డాకుల రాము, గోపాల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీధర్‌రెడ్డి హత్యను త్వరగా ఛేదించాలి

**చిన్నంబావి, జూన్ 07 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బొడ్డు శ్రీధర్‌రెడ్డిని హత్య చేసిన నిందితులను త్వరగా గుర్తించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చాల్సిన బాధ్యత రాష్ట్ర అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని ఇది రాజకీయ హత్యనా! లేక వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యనో త్వరగా ఛేదించి నిందితులను కఠినంగా శిక్షించాలని చిన్నంబావి మండల ఎంపిపి సోమేశ్వరమ్మ, జడ్పీటిసి వెంకటరమణమ్మలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జడ్పీటిసి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ లక్ష్మిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు బొడ్డు శ్రీధర్‌రెడ్డి హత్య కేసులో అనుమానితులుగా ఉన్న వారిని పోలీస్ కస్టడీలో ఉంచకుండా ప్రజల మధ్య స్వేచ్ఛగా వదలడం వలన మరిన్ని చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే అవకాశం ఉందని అనుమానితులను వెంటనే కస్టడీలోనే ఉంచి విచారణ కొనసాగించాలని వారు పోలీస్ డిపార్టుమెంట్‌ను కోరారు. గ్రామంలో జరిగిన ఈ సంఘటనలో ప్రధాన సూత్రధారులుగా బాధిత కుటుంబ సభ్యులు కొన్ని పేర్లు సూచించినప్పటికిని వారిని ఎలాంటి కస్టడీలోకి తీసుకోకుండా వదిలేయడం వలన కేసు పురోగతిని తారుమారు చేయడం జరుగుతుందని వెంటనే అనుమానితులను అరెస్ట చేయాల్సిన బాధ్యత పోలీసు డిపార్టుమెంటకు ఉన్నప్పటికి చూసి చూడనట్లు వ్యవహరించడం వల్ల 20 రోజులు కావస్తున్నా కేసు పురోగతిలో లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని వారన్నారు. ప్రజల మధ్య తిరుగుతూ గ్రామంలో పోలీసులకు ఎవరు సైతం నిజనిజాలు తెలియజేయకుండా భయభ్రాంతులకు గురిచేసే అవకాశం ఉందని వారన్నారు. బాధిత శ్రీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులను, ప్రతిపక్ష పార్టీలను అందరిని పలుమార్లు విచారణ పేరుతో మహిళలను సైతం వేధింపులకు గురి చేస్తున్నారని అధికార ప్రభుత్వంలో నాయకులుగా చలామణి అవుతున్న వారిని ఎలాంటి కస్టడీలోకి తీసుకోకుండా సామాన్య ప్రజలను వేధింపులకు గురి చేయడం సబబు కాదని కేసు త్వరగా ఛేదించాలంటే అనుమానితులను కస్టడీలో ఉంచాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రామస్వామి, మద్దిలేటి, నాయకులు తగరం కుర్మయ్య, కేశిరెడ్డి చిన్నారెడ్డి, జయగౌడ్, ప్రకాష్, మధు, దేగేశఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లిలో రెండు గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల ఏర్పాటు

### ఉదయం 10.30 గం.లనుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు పరీక్ష

### పరీక్ష కేంద్రాలలో అన్ని రకాల ఏర్పాట్లు .. ఎర్రవల్లి మండల ఇంఛార్జి తహసిల్దార్ ధరిణి షా

**ఇటిక్యాల,జూన్ 07 ప్రభాతవార్త :** ఈనెల 9వ తేదీ ఆదివారం నిర్వహించనున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు ఎర్రవల్లి మండలంలో సరస్వతి టెక్నో పాఠశాలలో 1 కేంద్రం అదేవిధంగా పదవ బెటాలియన్‌లోని సాయుధ చైతన్య పాఠశాలలో ఒక పరీక్ష కేంద్రం మండలంలో 2 చోట్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు మండల ఇంఛార్జి తహసిల్దార్ ధరిణిషా తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనల మేరకు పరీక్షకు హాజరయ్యే వారు నిబంధనలు పాటించాలని అలాగే పరీక్షకు హాజరయ్యే వారు హాల్ టికెట్‌తో పాటు ఆధార్ కార్డు, పాన్‌కార్డు, పాస్‌పోర్టు, ఓటర్ ఐడి కార్డు, ఇతర ప్రభుత్వ ఫొటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి వెంట తీసుకురావాలని సూచించారు. అంతేకాక పరీక్ష కేంద్రంలోకి ఉదయం 9 గం.ల నుండి 10 గం.ల వరకు అనుమతి ఉంటుందని ఆ తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడరని తెలిపారు. పరీక్షను ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని హాజరయ్యే వారు బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్నును తప్పనిసరిగా తెచ్చుకోవాలని పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్, చేతి గడియారాలు, బంగారు ఆభరణాలు, చేతి బ్యాగులు, పెన్ డ్రైవ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు, తెల్ల కాగితాలు అనుమతించబడవని ఇంఛార్జి తహసిల్దార్ ధరణిషా వివరించారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు హాజరయ్యే నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని కోరారు.

# మహబూబ్‌నగర్‌లో పెట్రోల్ పంపులపై తనిఖీలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 07 ప్రభాతవార్త :** పెట్రోల్ బంకలపై అందుతున్న సిఆర్ఓ సంస్థ ఫిర్యాదు నేపథ్యంలో లీగల్ మెట్రాలజీ శాఖ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి పి. రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం పలు పెట్రోల్ పంపులపై తనిఖీలు నిర్వహించింది. అందులో ముఖ్యంగా లక్ష్మీ నరసింహ ఫిల్లింగ్ స్టేషన్, బృందావన ఫిల్లింగ్ స్టేషన్, సఫా ఫిల్లింగ్ స్టేషన్‌లపై తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీలలో ఎటువంటి ఉల్లంఘనలు బయల్పడలేదు. ఈ సందర్భంగా పెట్రోల్ పంపువారు ప్రతిరోజు తమ పెట్రోల్ పంపులు సరిగా పని చేస్తున్నాయా లేదా అనే విషయాన్ని పెట్రోల్/డీజిల్ డెలివరీ ద్వారా నిర్ధారించుకున్న తర్వాతే వారి పంపులను వాడాలి. వారి పంపులకు ప్రతి సంవత్సరం విధిగా వెరిఫికేషన్ సర్టిఫికెట్ తీసుకోవాలి. వెరిఫికేషన్ సర్టిఫికెట్ కాల పరిమితి ముగిసిన తర్వాత వాడినట్లయితే వారిపై కేసు నమోదవుతుంది కావున పెట్రోల్ పంపు వారు తప్పనిసరిగా వెరిఫికేషన్ చేయించుకుని సర్టిఫికెట్ తీసుకున్నాకే వాడాల్సి ఉంటుంది. వినియోగదారులు కోరినట్లయితే ఐదు లీటర్ల క్యాన్‌తో డెలివరీలను చెక్ చేసి చూపించాలని జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి పి. రామకృష్ణ పేర్కొన్నారు. పై నిబంధనలు ఉల్లంఘించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా వినియోగదారులు వారికి ఎటువంటి కంప్లైంట్ ఉన్న లీగల్ మెట్రోలజీ శాఖ కార్యాలయంను సంప్రదించవచ్చని లేదా వాట్సాప్ ద్వారా ఫోన్ నంబర్ 9010651783కు కంప్లైంట్ నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

# రేపు జడ్చర్లలో మాదిగల జనసభ

### కరపత్రం విడుదల చేసిన మాదిగ జెఎసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్ట యాదన్న

**జడ్చర్ల, జూన్ 07 ప్రభాతవార్త :** జడ్చర్ల మండల కేంద్రంలో రేపు (ఆదివారం) నిర్వహించే మాదిగల జనసభను విజయవంతం చేయాలని మాదిగ జెఎసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్ట యాదన్న కోరారు. ఈ సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని పాత బజార్ హరిజనవాడలో మాదిగ జెఎసి జడ్చర్ల అధ్యక్షుడు సంతోష్‌కుమార్ అధ్యక్షతన మాదిగ జెఎసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్ట యాదన్న, మాదిగ జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీది గోపాలకృష్ణ చేతుల మీదుగా మాదిగల జనసభ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెట్ట యాదన్న మాట్లాడుతూ మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్నిజిల్లా కేంద్రాలలో జూన్ 7 నుంచి జరుగుతున్న మాదిగల జనసభను జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు 20శాతం రిజర్వేషన్ కావాలని మాదిగలకు జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగల జనసభ యాత్ర ఈనెల 9న మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో జరిగే జనసభకు మాదిగల ముద్దుబిడ్డ డా. పిడమర్తి రవి వస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో మాదిగలు, మాదిగ యువకులు, మహిళలు, మాదిగ మేధావులు అందరు మాదిగ జేఏసి, అనుబంధ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులను కోరారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో పాతబజార్ నాయకులు గణేష్, శంకరన్న మాదిగ, జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీది గోపాలకృష్ణమాదిగ, జెఎసి జిల్లా అధ్యక్షులు బుర్ర సురేష్, నాయకులు సుమన్, విజయరాజ్ పాల్గొన్నారు.

### ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌ను

## కలిసిన ప్రగతి ఫౌండేషన్ చైర్మన్

**కల్వకుర్తి, జూన్ 07 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని నాని ప్రజా భవన్‌లో శుక్రవారం వివిధ ప్రజా సమస్యలపై ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్, ప్రజావాణి ఇన్‌చార్జి డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ ఆరీఫుద్దీన్ కలిసి వినతి పత్రం అందించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలతో మమేకమై పనిచేసే స్వచ్ఛంద సేవ సంస్థలకు తమ సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రగతి ఫౌండేషన్ సభ్యులు ఖమర్ రహ్మాన్, జాకీర్ తదితరులు ఉన్నారు.

## ముగిసిన వేసవి క్రీడా శిక్షణ

**మాగనూరు,జూన్ 07 ప్రభాతవార్త :** మాగనూరు మండలంలోని మాగనూరు గ్రామంలో గత నెల రోజులుగా ఉచితంగా ఖోఖో ఆటలలో మెలకువలు నేర్చుకోవడంతో పాటు విద్యార్థులకు మానసిక ఆనందం శరీర దారుఢ్యం కలుగుతాయని అదేవిధంగా రాబోయే రోజులలో ఖోఖో ఆటలో విద్యార్థులు ముందు జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో ఆడతారని ఆశిస్తూ వేసవి క్రీడా శిక్షణ ప్రారంభించినందుకు చాల మంది విద్యార్థులు ఆటల యందు ఆసక్తి కనబర్చుకుని మెలకువలు నేర్చుకోవడం జరిగిందని తెలిపారు.

## నోట్ల లెక్కింపు యంత్రం బహూకరణ

**బిజినేపల్లి,జూన్ 07 ప్రభాతవార్త :** పాలెం వెంకన్న ఆలయానికి తాడూరు మండలం సిరసవాడ గ్రామానికి చెందిన జున్నా బస్విరెడ్డి, మాధవి దంపతులు ఆలయ సేవకు నోట్ల లెక్కింపు యంత్రాన్ని ఆల య చైర్మన్ జున్నా శేఖర్‌రెడ్డి ద్వారా ఆలయ అర్చకులకు అందజేశారు. స్వామివారి సేవలో తరిస్తూ మొక్కులు, ముడుపుల ద్వారా భక్తులు అందస్తున్నారని ఆలయ దినదినాభివృద్ధికి తోడ్పడుతున్న భక్తులందరికి స్వామివారి అనుగ్రహం, కృపా కటాక్షాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రవి రామానుజాచార్యులు, అర్చకులు జయంత్‌కుమార్, సొప్పరి బాలస్వామి, సురేంర్, బొనసి కురుమయ్య, ఆలయ సిబ్బంది బాబయ్య, జగదీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బడిబాట

**మక్తల్,జూన్ 07 ప్రభాతవార్త :** నూతన విద్యా సంవత్సరం ప్రారంభాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా రెండవ రోజైన శుక్రవారం మక్తల్ పట్టణంతో పాటు మండలంలోని అనుగొండ, కర్ని, చిట్యాల, పంచలింగాల, గుడిగండ్ల తదితర గ్రామాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీలు నిర్వహించి విద్య ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. బడిఈడు పిల్లలందరూ తప్పనిసరిగా బడుల్లోనే ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. వెంకటేష్, భీమ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నీట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం

**మక్తల్,జూన్ 07 ప్రభాతవార్త :** వైద్య విద్యలో ప్రవేశం కోసం ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ 2024 పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చి ర్యాంకులు సాధించిన అక్షర హైస్కూల్ పూర్వ విద్యార్థులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. మక్తల్‌కు చెందిన జె. ప్రీతి కాత్యాయని 603 మార్కులు, నవజారాణి 539 మార్కులు సాధించి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచారు. దీంతో శుక్రవారం స్థానిక అక్షర హైస్కూల్‌లో యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాఘవేందర్‌రెడ్డి, డైరెక్టర్ ధర్మరాజు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో పట్టుబడ్డ రేషన్ బియ్యం

### కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి

**కల్వకుర్తి, జూన్ 07 ప్రభాతవార్త:** రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి పేర్కొన్నారు. ఎస్ఐ మాధవరెడ్డి తెలిపిన వవరాల ప్రకారం... నాగర్‌కర్నూల్ రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా బల్మూరు మండలం నుంచి ప్రజా పంపిణీకి సంబంధించి రెండు బొలెరో వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న 27 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని దాదుల్లో పట్టుకున్నామని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. బల్మూరు మండలం తుమ్మన్‌పేటకు చెందిన వాహన డ్రైవర్, ఓనర్ సయ్యద్ బాషా, అదే గ్రామానికి చెందిన బతికే మల్లేష్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, వాహనాన్ని సీజ్ చేశామని ఎస్ఐ తెలిపారు.

### వైభవంగా సంతోషిమాత

## అమ్మవారి పూజలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 07 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీలో గల సంతోషిమాత దేవాలయంలో శ్రీ క్రోధినామ సంవత్సర జేష్ట మాసం పాడ్యమి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు అల్లాడి ప్రకాష్‌శర్మ తెలిపారు. ఆలయంలో సంతోషిమాత అమ్మవారికి శాస్త్రోక్తంగా ఉదయం ప్రత్యేక ద్రవ్యాలతో అభిషేకం, అలంకరణ, మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన, ఉద్యానవనం, కళశ పూజలు, వడి బియ్యం, డోలారోహణం భక్తులచే నిర్వహించినట్లు తెలిపారు. శ్రీ లలిత సహస్ర పారాయణ పఠనం, లింగాష్టకం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేకంగా నైవేధ్యాలు నివేధన, మహా మంగళహారతి చేపట్టారు. అనంతరం పాల్గొన్న భక్తులందరికి తీర్థ ప్రసాదాలతో అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అన్న ప్రసాద సేవలో కొత్త రేవతి, శ్రీనివాసులు దంపతులు పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో మహతి ప్రదర్శించిన అమ్మవారి నృత్య ప్రదర్శన పలువురు భక్తులను ఆకర్షించాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మలిపెద్ది బాగ్యమ్మ, పెద్దమారూర్ రాజేశ్వరి, రాచేర్ల శివకుమార్, వేణుగోపాల్‌రావు, భక్తులు సరస్వతి, రాజేశ్వరి, జ్యోతి, రమాదేవి, బాలీశ్వరి మహిళలు తదితరులు ఉన్నారు.